# జనం రిపోర్టర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 153 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 23 - సెప్టెంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను.

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948


## పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత దీక్షతో తప్పును ఒప్పుకున్నారు : మాజీ మంత్రి రోజా



వందరోజుల పాలనలో వైఫల్యాల నుంచి తప్పించుకోవడానికి కట్టుకథలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన తప్పును పవన్ కల్యాణ్ అంగీకరిస్తూ దీక్ష

## చంద్రబాబు 100 రోజుల పాలన



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.42 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

గెలిపించిన ప్రజలకు మంచి చేయాలనే తెదేపాలో చేరుతున్నారన్నారు.

నెల్లూరు: సీఎం చంద్రబాబు 100 రోజుల పాలన చూసి పలువురు తెదేపాలో చేరుతున్నారని

## 'దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి'..



ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం మాయావతి ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళల భద్రత, గౌరవానికి సంబంధించి ప్రభుత్వాల ఉద్దేశాలు,

లక్నో: దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని బహుజన్

## ఇరాన్‌లో భారీ పేలుడు..



- ప్రాణాలు కోల్పోయిన 51 మంది
- మరో 20 మందికి పైగా గాయపడ్డారు.
- పేలుడు జరిగిన సమయంలో బ్లాక్‌లలో 69 మంది కార్మికులు ఉన్నారని
- 24 మంది అందులో చిక్కుకుపోయినట్లు కొందరు అంటున్నారు.

తూర్పు ఇరాన్‌లోని దక్షిణ ఖొరాసన్ ప్రావిన్స్‌లోని బొగ్గు గనిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్యాస్ లీక్ కారణంగా పేలుడు సంభవించి 51 మంది ప్రాణాలు కోల్పోయారు. రాజధాని టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 540 కిలోమీటర్ల దూరంలోని టబాస్‌లోని గనిలోని రెండు బ్లాకుల్లో మీథేన్ గ్యాస్ పేలుడు సంభవించడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు. మిగతా..2లో

# పార్టీకి కార్యకర్తలే బలం... వారి త్యాగాలను మర్చిపోలేం

అమరావతి: మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు, గ్రామస్థాయి పార్టీ నేతలతో ఏపీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(ఆదివారం) మంగళగిరిలోని పార్టీ కార్యలయంలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీకి కార్యకర్తలే బలం...వారి త్యాగాలను మర్చిపోలేమని అన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు అంటున్నారని చెప్పారు. ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని సూచించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించి ప్రజల మనోభావాలు దెబ్బతీసిందని... దోషులను వదిలిపెట్టమని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వ తప్పులు సరిదిద్దుతూ... .వ్యవస్థలను చక్కదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.



## ఏపీలో మళ్ళీ భారీ వర్షాల హెచ్చరిక

- నేడు ఈ జిల్లాలలో మోస్తరు వర్షాలు
- ఈ ప్రాంతాలలో నేడు తేలికపాటి వర్షాలు
- రానున్న మూడు నాలుగు రోజులు జాగ్రత్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ భారీ వర్షాలు హెచ్చరికను చేసింది వాతావరణ శాఖ. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో నిన్నటి నుంచి తేలికపాటి నుండి భారీ వర్షాలు నమోదు అవుతున్నాయి.

# ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్



హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హొటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశం

జాగ్రత్తగా మెలగాలని వారికి సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు.

త్వరలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందజేస్తామని పేర్కొన్నారు.

2021లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 22: కాంగ్రెస్ పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓ హొటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. జాగ్రత్తగా మెలగాలని వారికి సీఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు.

ప్రధాని మోదీకి సీఎం మమతా బెనర్జీ మళ్లీ లేఖ

ప్రతి ఎమ్మెల్యే సాయంత్రం 4.00 గంటల నుంచి 6.00 గంటల వరకు నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు సమయం కేటాయించాలని పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. మిగతా..2లో

## బెంగాల్ వరదలపై ప్రధానికి దీదీ రెండో లేఖ



- రాష్ట్రంలో 50లక్షల మంది ప్రజలు వరదల బారిన పడి తీవ్రంగా నష్టపోయారన్నారు
- ప్రధానికి రాసిన తొలి లేఖపై కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ స్పందిస్తూ..
- రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి నోటీసులు లేకుండా నీటిని విడుదల చేశారని మమతా తప్పుపట్టారు

కోల్‌కతా: తమ రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మిగతా..2లో

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం..



అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం..

8 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని హైడ్రా అధికారులు

పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు

కూకట్‌పల్లి నల్ల చెరువులో క్యాటరింగ్ వ్యాపారాల షెడ్లను కూల్చివేసినట్లు తెలిపారు. నల్ల చెరువు వద్ద నాలుగు ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట, పటేల్ గూడలో కూల్చివేసినట్లు చెప్పారు. అక్రమ నిర్మాణాలపై మిగతా..2లో

## జనసేనలో చేరికకు ముహూర్తం ఖరారు



26వ తేదీన చేరనున్నట్లు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జనార్ధన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన పార్టీ నేతలకు తాను సూచించబోనని స్పష్టం జనసేనలో చేరుతున్నట్లు బాలినేని ప్రకటించారు.

ఒంగోలు, సెప్టెంబర్ 22: జనసేన పార్టీలో గురువారం అంటే.. 26వ తేదీన చేరనున్నట్లు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తనపై మొదటి నుంచి మంచి అభిప్రాయం ఉందన్నారు. గతంలో రెండు మూడు మీటింగ్స్‌లో వైసీపీలో బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి మంచి వ్యక్తులు ఉన్నారంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారని ఈ సందర్భంగా బాలినేని గుర్తు చేశారు.

విమానంలో ఎలుక... అత్యవసరంగా ల్యాండింగ్..

ఆదివారం ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

## కల్తీ జరగలేదని ప్రమాణం చేస్తాం..



చంద్రబాబు అవాస్తవాలతో అప్రతిష్టపాలు చేస్తున్నారని వైసీపీ నాయకుడు,

వైసీపీ హయాంలో లడ్డూ తయారిలో ఎలాంటి కల్తీ జరుగలేదని

అధికారం కోసం మామను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబ

అమరావతి : తిరుపతి లడ్డూ వ్యవహారంలో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి మిగతా..2లో

# కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ అభిమానులు ఉన్నారని.
- రేవంత్ రెడ్డి పదవిని లాక్కోడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు
- సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు.
- చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు.




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ అభిమానులు ఉన్నారని. ఏం జరిగినా తమకు తెలుస్తుందని చెప్పారు తప్పకుండా అన్నీ బయటకు వస్తాయని , అన్నీ బయట పెడతామని కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలి.. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. రేవంత్ రెడ్డి పదవిని లాక్కోడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప ఉద్యోగాలు పోయినట్లే రేవంత్ కూడా తన ఉద్యోగం కోల్పోబోతున్నాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు. సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తాం.. మిగతా..2లో

## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

తన బావమరిదికి అక్రమంగా టెండర్లు కట్టబెట్టిన వ్యవహారం రేవంత్ మెడకు చుట్టుకుంటుందని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తరచుగా చెబుతున్న ఫోర్త్ సిటీ కాదని.. ముచ్చర్ల ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఆరోపించారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తమకు ఎక్కడ అవినీతి జరుగుతుందో తెలియదా? అని అన్నారు. కొడంగల్ లిఫ్ట్ కథ సహా.. సీఎం కుటుంబ సభ్యుల అవినీతిని తేలుస్తామని కేటీఆర్ అన్నారు. బావమరిది వ్యవహారంలో ఇరికిపోయానని సీఎంకు కూడా తెలుసునని అన్నారు. చట్టాలే కాదు.. చుట్టరికాలు కూడా ప్రభుత్వ పెద్దలకు తెలియనట్లుందని కేటీఆర్ విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సీజే వద్దకు మంత్రి పొంగులేటి తనతో కలిసి రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

## కల్తీ జరగలేదని ప్రమాణం చేస్తాం..

మొదటి పేజి తరువాయి

చంద్రబాబు అవాస్తవాలతో అప్రతిష్టపాలు చేస్తున్నారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. వైసీపీ హయాంలో లడ్డూ తయారిలో ఎలాంటి కల్తీ జరుగలేదని తామంతా వేంకటేశ్వర స్వామి వద్ద ప్రమాణం చేస్తాం. మీరు చేస్తారా? అంటూ చంద్రబాబు ను ప్రశ్నించారు. ఆదివారం తాడేపల్లిలో వైసీపీ నాయకులతో కలిసి అంబటి మీడియాతో మాట్లాడారు. కూటమి హయాంలో జరిగిన తప్పును జగన్ మీద నెడుతున్నారని విమర్శించారు. అధికారం కోసం మామను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు దేవుడు మీద కూడా రాజకీయం చేస్తున్నారని, దేవుడు అతడిని క్షమించడం అన్నారు. అసత్య ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి ప్రాయశ్చిత్తం కోసం దీక్ష చేయాలని, ప్రజలను క్షమించమని అడగాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియాలని విమర్శించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంపై బీజేపీ నాయకుల దాడిని ఆయన ఖండించారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి దాడిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత దీక్షతో తప్పును ఒప్పుకున్నారు : మాజీ మంత్రి రోజా

మొదటి పేజి తరువాయి

అమరావతి : తిరుమల లడ్డూ తయారిలో కల్తీ నెయ్యి అంశంపై ఏపీలో అధికార, విపక్ష పార్టీ నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది . మీ వైఫల్యమేనంటూ ఒకరు, కాదు కాదు వందరోజుల పాలనలో వైఫల్యాల నుంచి తప్పించుకోవడానికి కట్టుకథలు అల్లుతున్నారంటూ ఇంకొకరు చేస్తున్నా ప్రత్యారోపణలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. లడ్డూ వ్యవహారంలో మాజీ మంత్రి రోజా మొదటిసారి స్పందించారు. చంద్రబాబు అబద్ధపు ప్రచారాలపై ఆడిపోసుకుంటూనే పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత దీక్షపై తనదైన శైలీలో విమర్శలు గుప్పించారు. ప్రాయశ్చిత ఎవరు చేస్తారని ప్రశ్నించారు. తప్పుచేసినవారు చేస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన తప్పును పవన్ కల్యాణ్ అంగీకరిస్తూ దీక్ష చేశాడని భావిస్తున్నామని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి ఉన్నపుడు తిరుమలను సందర్శించిన మోదీ, సీజేఐలు, చంద్రబాబు కుటుంబాలు ఆనాడు లడ్డూ నాణ్యతపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. టీటీడీ ప్రతిష్టను దిగజార్చే విధంగా చంద్రబాబు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. కూటమి పాలనలో విషయం బయటకు వచ్చినందున అందుకు కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. వందరోజుల పాలనలో జరిగిన అఘాయిత్యాలను కప్పి పుచ్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని రోజా మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకాండ, దాడులు, వరదలో జరిగిన నష్టం నుంచి తప్పించుకోవడానికి లడ్డూ వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చారని విమర్శించారు.

## బెంగాల్ వరదలపై ప్రధానికి దీదీ రెండో లేఖ

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీకి రెండో లేఖ రాశారు. రాష్ట్రంలో 50లక్షల మంది ప్రజలు వరదల బారిన పడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరు చేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతి లేకుండా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో అనేక జిల్లాలు నీట మునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలి లేఖపై కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ స్పందిస్తూ.. డీవీసీ రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతి దశలోనూ రాష్ట్ర అధికారులకు తగిన సమాచారం ఇచ్చామని వివరణ ఇచ్చారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ..."డీవీసీ డ్యామ్‌ల నుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి, సహకారంతో జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రతినిధులతో కూడా సంప్రదించాల్సి ఉంటుంది. అయితే.. అలా జరగలేదు. అన్ని కీలక నిర్ణయాలను కేంద్ర జల కమిషన్ ప్రతినిధులు, జలశక్తి మంత్రిత్వశాఖ, కేంద్రం ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారు" అని ఆరోపించారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రప్రభుత్వానికి ఎటువంటి నోటీసులు లేకుండా నీటిని విడుదల చేశారని మమతా తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు. ఇక రిజర్వాయర్ల నుంచి నీటిని తొమ్మిది గంటల పాటు ఏకధాటిగా విడుదల చేయడానికి ముందు స్వల్ప వ్యవధిలో సమాచారం ఇచ్చారన్నారు. ఆ కొద్దిసేపట్లో అత్యవసర సహాయక చర్యలు తీసుకోవడం సాధ్యం కాదన్నారు.

## 'దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి'..

మొదటి పేజి తరువాయి

సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం మాయావతి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. అలాగే మహిళల భద్రత పట్ల ప్రభుత్వ విధానాలను ఆమె ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, బెంగాల్, ఒడిశా, కర్ణాటక సహా దేశ వ్యాప్తంగా మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని మాయావతి ట్వీట్ చేశారు. అయితే పెరుగుతున్న నేరాల సంఘటనలపై ప్రత్యారోపణలతో సంకుచిత రాజకీయాలకు పాల్పడడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మహిళల భద్రత, గౌరవానికి సంబంధించి ప్రభుత్వాల ఉద్దేశాలు, విధానాల్లో తీవ్ర లోపం ఉన్నదా? అని ప్రశ్నించారు. అలా అయితే దీని గురించి తీవ్రంగా ఆలోచించాల్సిన సమయం ఇదేనని ఎక్స్‌లో ఆదివారం పోస్ట్ చేశారు. కాగా, మహిళలపై నేరాల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం, పోలీసుల ప్రమేయం పరిస్థితిని మరింత తీవ్రంగా మారుస్తున్నదని మాయావతి విమర్శించారు. ఈ నిర్లక్ష్యాన్ని విడిచిపెట్టాలని, నిష్పక్షపాతంగా, సీరియస్‌గా వ్యవహరించడం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యమని సూచించారు. తద్వారా ఇలాంటి ఘోరమైన నేరాల వల్ల రాష్ట్రం, దేశం అపఖ్యాతి కాకుండా కాపాడుకోవచ్చని వరుస ట్వీట్లలో పేర్కొన్నారు.

## చంద్రబాబు 100 రోజుల పాలన

మొదటి పేజి తరువాయి

పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ వైకాపాను వీడి తెలుగుదేశంలో చేరారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఛైర్‌పర్సన్‌తో పాటు మరో ఏడుగురు వైకాపా కౌన్సిలర్లు తెదేపాలో చేరారు. తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అభివృద్ధి కోసం తాము తెదేపాలో చేరామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. అందరికి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించడంతో అభివృద్ధి జరగలేదని మంత్రి నారాయణ అన్నారు. నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని నగర పంచాయతీకి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.42 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేలా మరిన్ని నిధులు విడుదల చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. గెలిపించిన ప్రజలకు మంచి చేయాలనే తెదేపాలో చేరుతున్నారన్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చే నిధులను జగన్ రాబట్టలేకపోయారని నారాయణ విమర్శించారు.

## ఇరాన్‌లో భారీ పేలుడు..

మొదటి పేజి తరువాయి



గత రాత్రి ఈ పేలుడు సంభవించిందని ఇరాన్ మీడియా తెలిపింది. పేలుడు జరిగిన సమయంలో బ్లాక్‌లలో 69 మంది కార్మికులు ఉన్నారని దక్షిణ ఖొరాసన్ గవర్నర్ జావద్ ఘెనాట్జాదే తెలిపారు. ఆ 69 మంది మదంజూ గనిలోని బీ, సీ బ్లాక్‌లలో పని చేస్తున్నారని అన్నారు. బ్లాక్ సీలో 22 మంది, బ్లాక్ బీలో 47 మంది ఉన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని చెప్పారు. గనిలో ఇంకా ఎంత మంది చిక్కుకుపోయారో తెలియరావడం లేదని తెలిపారు. 24 మంది అందులో చిక్కుకుపోయినట్లు కొందరు అంటున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మంత్రులతో మాట్లాడానని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రమాదం జరిగిన స్థలం ఇరాన్‌లో అతిపెద్ద బొగ్గు గనుల ప్రాంతంగా ఉంది. ఇరాన్‌లోని బొగ్గు గనుల వద్ద గతంలోనూ ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

# ఏపీలో మళ్లీ భారీ వర్షాల హెచ్చరిక

మొదటి పేజి తరువాయి



ఈ క్రమంలో మళ్లీ సోమవారం బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని దీని ప్రభావంతో ఎల్లుండి నుంచి మళ్లీ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో తూర్పు పశ్చిమ గాలి విచ్చిన్నతిలో కేంద్రీకృతమై మధ్య ట్రోపో ఆవరణం స్థాయిల వరకు ఆవర్తనం విస్తరించి ఉన్న కారణంగా మళ్లీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక ఇదే సమయంలో మళ్లీ సెప్టెంబర్ 23వ తేదీ వాయువ్య మరియు దాని పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దాని ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య, వైఎస్ఆర్, చిత్తూరు, తిరుపతి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. అంతేకాదు విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణ, బాపట్ల, నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇక సోమ, మంగళవారాలలో కూడా అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉందని తెలిపింది నిన్న ఏపీలో ఈ ప్రాంతాల్లో వర్షాలు ఇప్పటికే నిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనిఅల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, ప్రకాశం, నంద్యాల మరియు కర్నూలు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిశాయి. అంతేకాదు శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, పార్వతీపురం మన్యం, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, శ్రీ సత్య సాయి, అనంతపురం, వైయస్సార్, చిత్తూరు, తిరుపతి అన్నమయ్య జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో తేలికపాటి వర్షాలకు కురిసాయి. రానున్న మూడు నాలుగు రోజులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని, పలు జిల్లాలలో భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీంతో వర్షాలు కురిసే ప్రాంతాలలో ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని భారత వాతావరణ శాఖ సూచన చేసింది.

## ఆనాడు వైఎస్.. తర్వాత జగన్.. సీఎం చంద్రబాబు నిప్పులు




అమరావతి: ప్రపంచవ్యాప్తంగా తిరుమలకు ఎంతో విశిష్టత ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇప్పటి వరకూ పాలకులెవ్వరూ తిరుమల పవిత్రత దెబ్బతీసే సాహసం చేయలేదని అన్నారు. ఏపీ సచివాలయంలో ఇవాళ(ఆదివారం) సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎందరికో స్ఫూర్తిదాయకమైన పవిత్ర క్షేత్రంలో ఐదేళ్లుగా అపవిత్ర కార్యక్రమాలు చేపట్టారని చంద్రబాబు ఆరోపించారు. రాజకీయ పునరావాస కేంద్రంగా తిరుమలను మార్చారని ధ్వజమెత్తారు . దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఏడు కొండలను 2కొండలు అంటేనే ఎంతో పోరాటం చేశామని అన్నారు. తనకు వ్యక్తిగతంగానూ తిరుమల శ్రీవారంటే చిన్నప్పటి నుంచీ ఎంతో నమ్మకమని తెలిపారు. అలిపిరి ఘటనలో తాను ప్రాణాలతో బయటపడటం స్వామి వారు చేసిన అద్భుతమే తప్పా, ఆ బ్లాస్ట్‌లో ప్రాణాలతో బయటపడటం అసాధ్యమని చెప్పారు. ఎవరి అకౌంట్లు ఎప్పటికప్పుడు స్వామి వారు సెటిల్ చేస్తారని... ఆయన మహత్యం అది అని సీఎం చంద్రబాబు తెలిపారు. టీటీడీ ప్రసాదం ఒక మంచి వాసనతో ఉంటుందని అన్నారు. తిరుమల వంటలు రుచికరంగా ఉంటాయని చెప్పారు. తిరుమల లడ్డూకు చాలా డిమాండ్ ఉంటుందని వివరించారు. ఒక్కో లడ్డూకు 40 గ్రాముల ఆవునెయ్యి వాడతారని సీఎం చంద్రబాబు అన్నారు. స్వామి వారి ప్రసాదాన్నిఎవరూ కూడా కాపీ చేయడానికి వీలు లేదని చెప్పారు. అలాంటి ప్రత్యేకత ఉండే వేంకటేశ్వర స్వామి దగ్గర వైసీపీ అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. కొండపై వ్యాపారాలు చేశారని ఆరోపించారు. అన్యమతస్తులను టీటీడీ ఛైర్మన్‌గా చేశారని అన్నారు. రాజకీయ కేంద్రంగా టీటీడీని వాడుకున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. తిరుమల లడ్డూ నాణ్యత, సువాసనలో ఎంతో విశిష్టత ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. స్వామి వారి మహత్యం ఉంది కాబట్టే ఎంతో మంది లడ్డూని కాపీరైట్ చేయాలనుకున్నా చేయలేకపోయారని అన్నారు. అంతటి విశిష్టత ఉన్న లడ్డూకి వాడే పదార్థాలకు రివర్స్ టెండరింగ్ పెట్టి నాణ్యత దెబ్బతీశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. నాసిరకం వారికి గేట్లు తెరిచినట్లుగా రివర్స్ టెండరింగ్ నిబంధనలు మార్చేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. ఫలితంగా ప్రధాన సంస్థలు ఏవీ టెండర్‌లో పాల్గొనలేక పోయాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అలాంటిది వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయ ప్రతిష్టను దెబ్బతీశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ట్రస్టు బోర్డుల నియామకాలు ఓ గ్యాంబ్లింగ్‌గా మార్చేశారని చెప్పారు. ఇష్టానుసారంగా వీఐపీ టిక్కెట్లు అమ్ముకున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. కొండపై వ్యాపారాలు చేశారని అన్నారు. అన్యమతస్తులను టీటీడీ ఛైర్మన్‌గా చేశారని చెప్పారు. రాజకీయ కేంద్రంగా టీటీడీని వాడుకున్నారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. తిరుమల అన్నదానంలో భోజనం చేస్తేనే ఓ ప్రత్యేక అనుభూతి కలిగేలా కూటమి ప్రభుత్వంలో కార్యక్రమాలు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జనసేనలో చేరికకు ముహూర్తం ఖరారు

మొదటి పేజి తరువాయి



జనసేన పార్టీ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా తాను పని చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీలో ఉన్న ఇబ్బందుల వల్లే తాను పార్టీ మారాల్సి వచ్చిందని విలేకర్లు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

భారత్‌లో సరే.. చైనాలో జనరల్ రైలు బోగీలో ప్రయాణం ఎలా ఉంటుందో ఎప్పుడైనా చూశారా?

టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలపై పక్షం రోజుల క్రితమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి లేఖ రాశానన్నారు. తనపై విచారణ జరిపితే అందుకు తనకు ఏ మాత్రం అభ్యంతరం లేదని తెలిపారు. టీడీపీ నేత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేసిన వ్యాఖ్యలపై బాలినేని ఈ సందర్భంగా స్పందించారు.

రైల్వే ట్రాక్‌పై గ్యాస్ సిలిండర్లు, డిటోనేటర్లు.. తృటిలో తప్పిన రైలు ప్రమాదం

అవి మంచి పద్ధతి కాదన్నారు. ప్రశ్నించే పార్టీ.. జనసేన అని పవన్ కళ్యాణ్ చెప్పారని తెలిపారు. ఇప్పుడు ఏమైనా తప్పులు జరిగితే తాను సైతం ప్రశ్నిస్తానని ఆయన పేర్కొన్నారు. లోకల్‌గా ఉన్న వ్యక్తిని ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకున్నారని.. ఈ నేపథ్యంలో దామచర్ల జనార్దన్ ఆయన పని ఆయన చేసుకుంటారని చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే జనార్దన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన పార్టీ నేతలకు తాను సూచించబోనని స్పష్టం చేశారు.

పీఎస్‌లో వైఎస్ జగన్‌పై ఫిర్యాదు

అయితే ఒంగోలులో ఫ్లెక్సీలు ఎవరు కట్టారో తనకు తెలియదన్నారు. టిడిపి ఎమ్మెల్యే జనార్దన్ ఫోటోలు ఉన్నాయని ఫ్లెక్సీలు తొలగించారని చెప్పారు. ఎమ్మెల్యే జనార్దన్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు పెట్టుకోవాలని తన వాళ్లకు చెబుతానని బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కూటమికి పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఇక వైసీపీకి కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకోలేదు. అదీకాక పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలి వల్లే పార్టీ ఓటమికి కారణమని పార్టీలోని కీలక నేతలు భావిస్తున్నారు. ఆ క్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి,సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యలు పార్టీకి రాజీనామా చేశారు. దీంతో గురువారం జనసేనలో చేరుతున్నట్లు బాలినేని ప్రకటించారు. ఇక సామినేని, కిలారు రోశయ్య సైతం గురువారం జనసేన పార్టీలో చేరనున్నారనే ప్రచారం సాగుతుంది.

## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్

మొదటి పేజి తరువాయి



బీసీ జనగణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. త్వరలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్డు ఆధారంగానే ఆ ఫ్యామిలీకి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు.

జనసేనలో చేరికకు ముహూర్తం ఖరారు

ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టే విధంగా సన్నద్ధంగా ఉండాలని పార్టీ ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సీఎల్పీ సమావేశంలో పీసీసీ కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు.

విమానంలో ఎలుక... అత్యవసరంగా ల్యాండింగ్..

ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ప్రకాశ్ గౌడ్ తదితరులు సైతం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భారత్‌లో సరే.. చైనాలో జనరల్ రైలు బోగీలో ప్రయాణం ఎలా ఉంటుందో ఎప్పుడైనా చూశారా?

గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. సీఎంగా, పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కొనసాగుతు వస్తున్నారు. అలాంటి వేళ.. పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. ఆ క్రమంలో బీసీ వర్గానికి చెందిన బి. మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ఇటీవల పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది.

రైల్వే ట్రాక్‌పై గ్యాస్ సిలిండర్లు, డిటోనేటర్లు.. తృటిలో తప్పిన రైలు ప్రమాదం

దాంతో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఆయన ఇటీవల బాధ్యతలు చేపట్టారు. అయితే కొత్త పీసీసీ అధ్యక్షుడి నియామకం అనంతరం సీఎల్పీ సమావేశం జరగడం చాలా కాలంగా ఓ ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. ఇక 2021లో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి కాంగ్రెస్ పార్టీని ఆయన ప్రజల్లోకి తీసుకు వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను సైతం ఆయన తన వాగ్దాటితో వివిధ సభల్లో ఎండగట్టారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి.. బీఆర్ఎస్‌ను ప్రతిపక్షానికి పరిమితం చేసిన విషయం విధితమే.

## గాజాలో స్కూల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి..

గాజా నగరంలోని ఓ స్కూల్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ సైన్యం దాడుల నేపథ్యంలో మృతులంతా తమ ప్రాణాలను కాపాడుకునేందుకు పాఠశాలలో ఆశ్రయం పొందుతున్నారు. అయితే, పాఠశాల ఆవరణలో ఉగ్రవాదులను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఆదివారం ఉదయం సమయంలో కాఫర్ ఖాస్సెమ్ పాఠశాలపై దాడి జరిగిందని పాలస్తీన అధికారులు తెలిపారు. మరణించిన వారిలో హమాస్ పబ్లిక్ వర్క్స్ అండ్ హౌసింగ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మాజెద్ సలీహ్ సైతం ఉన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రకారం.. దాడి హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకున్నామని.. పౌర ప్రాణనష్టాన్ని తగ్గించడానికి వైమానిక నిఘా, ఇతర చర్యలను ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలను సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నట్లు ఇజ్రాయెల్ చేసిన వాదనలను హమాస్ తిరస్కరించింది. అదే సమయంలో తమ యోధులు ఇజ్రాయెల్ దళాలపై అనేక దాడులు చేశారని హమాస్ సాయుధ విభాగం తెలిపింది. ప్రస్తుతం అవసరమైన విడి భాగాలు, ఇంధనం కొరత కారణంగా అన్ని ఆసుపత్రుల్లో సేవలు పది రోజుల్లో ఆగిపోవచ్చని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. సెంట్రల్ గాజా స్ట్రిప్ నగరమైన డెయిర్ అల్-బలాలో నిర్వాసిత మహిళ మాట్లాడుతూ భారీ వర్షాలు తాత్కాలిక శిబిరాలను కూడా ముంచెత్తాయని ఆవేదన వ్యక్తం చేసింది. రోజంతా వర్షం పడితే పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని.. కొత్తగా గుడారాలు ఏమీ వద్దని.. యుద్ధం ముగియాలని కోరుకుంటున్నామన్నారు. దాదాపు పది లక్షల మంది ప్రజలు దీర్ అల్-బలాహ్‌లో ఆశ్రయం పొందుతున్నారు.

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం..

హైడ్రా ఉక్కుపాదం.. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాల్లో కూల్చివేతలు హైదరాబాద్: భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాల్లో ఇవాళ(ఆదివారం) ఉదయం నుంచి పలు కట్టడాలను కూల్చివేశారు. ఇంకా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కూల్చివేతలపై హైడ్రా అధికారులు కీలక వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసినట్లు వెల్లడించారు. కూకట్‌పల్లి నల్ల చెరువులో క్యాటరింగ్ వ్యాపారాల షెడ్లను కూల్చివేసినట్లు తెలిపారు. నల్ల చెరువు వద్ద నాలుగు ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట, పటేల్ గూడలో కూల్చివేసినట్లు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాల కోసం బిల్డర్ నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశామని అన్నారు. కిష్టారెడ్డిపేటలో ఒక ఎకరా, పటేల్ గూడాలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈరోజు కూల్చివేతల ద్వారా 8 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని హైడ్రా అధికారులు ప్రకటించారు. పేదల పట్ల హైడ్రా కర్కశంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్దలకు నోటీసులు ఇచ్చి టైం ఇస్తున్న హైడ్రా అధికారులు పేదల పట్ల మాత్రం కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న తమకు కనీసం టైం ఇవ్వకుండా ఆస్తితో పాటు అందులో ఉన్న వస్తువులను సైతం నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మా నిర్మాణాలు కూల్చేముందు మమ్మల్ని చంపేయండి' అంటూ కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలువైన సామాన్లు కూడా బయటకు తీసుకోకుండా..

# సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్,సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :సహకార బ్యాంకులు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గంగాధర మండల కేంద్రంలో కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు శాఖను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార బ్యాంకుల వల్ల స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. రైతులు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు సహకార బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ....తక్కువ వడ్డీరేట్లకు రుణాలు అందించే సహకార బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గ్రామాలకు సహకార బ్యాంకు సేవలను విస్తరించాలని కోరారు.



కరీంనగర్ జిల్లాలో రెండవ బ్రాంచ్ గా గంగాధరలో కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు సేవలు అందించనున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సహకార అధికారి రామానుజాచార్య, కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ సార్ చదివిస్తే చదువుకుంటాం మీరే మాకు దిక్కు మా కుటుంబాన్ని ఆదుకోండి సార్





చింతలపూడి సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన మా నాన్నగారి పేరు పసుపులేటి పుల్లారావు, భార్య కృష్ణవేణి వీరికి మేమిద్దరం ఆడపిల్లలం భువనేశ్వరి, గీతాంజలి,చాలా నిరుపేద కుటుంబం.తినడానికి తిండి లేదు.కట్టుకోవడానికి గుడ్డ లేదు.ఉండానికి ఇల్లు లేదు .రోడ్డు పక్కన డ్రైనేజీ దగ్గరలో నివసిస్తున్నాము. నేను వాళ్ళ పెద్ద అమ్మాయి భువనేశ్వరిని చింతలపూడి కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాను.నాకు పదవ తరగతిలో 525 మార్కులు వచ్చాయి. మాచెల్లి అదే గ్రామంలో గవర్నమెంట్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతుంది. మానాన్నగారు ఊరు ఊరు తిరుగుతూ కూరగాయలు అమ్ముకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాము. మా అమ్మకు కళ్ళు కనపడవు, ఇంటి పనులు చూసుకుంటూ ఉంటారు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ సార్ కి మాది చాలా నిరుపేద కుటుంబం. చాలా దీనమైన పరిస్థితిలో ఉన్నాము. మాకంటూ ఈ గ్రామంలో నా అనే వారు ఎవరూ లేరు .అమ్మకి కీళ్లవాతం కూడా వచ్చింది .ఏ పని చేయలేదు మా నాన్నగారు ఒక్కళ్ళే పనికి వెళ్తారు. ఇటీవల కాలంలో మా నాన్నగారికి ఆపరేషన్ చేయించాము .మాకు రోజు గడవడం చాలా కష్టంగా ఉంది. అయినా సరే నన్ను మా చెల్లిని చదివించాలని ఆశపడ్డారు. కానీ ఆర్థిక పరిస్థితి బాగోలేదు.మేము ఓసి కాపు కులానికి చెందిన వాళ్ళం మాకు ఇల్లు లేక ఆడపిల్లల మైన మేము చాలా ఇబ్బందులు పడుతున్నాము.మా అమ్మకు పెన్షన్ కూడా రావడం లేదు. మేము చిన్న వయసులోనే చాలా ఇబ్బందులు పడుతున్నాము.కుటుంబం మొత్తం చనిపోదాము అనుకున్నాము. ఆ పరిస్థితిలో మాకు ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ గారిని పిలిస్తే మా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆలోచన వచ్చి ఆగిపోయాము. ఎమ్మెల్యే సార్ మా కుటుంబాన్ని ఆదుకుంటారని ఆశిస్తున్నాము.నేను బాగా చదువుకొని మా తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని అనుకుంటున్నాము.దయచేసి ఎమ్మెల్యే గారు మాకు సహాయం చేస్తారని వేడుకుంటున్నాము. ఎంతోమందికి హెల్ప్ చేస్తున్నారు.మీరు మాలాంటి నిరుపేద కుటుంబానికి మీరే దిక్కు మీరు చదివిస్తే చదువుకుంటాము. మాకుటుంబాన్ని ఆదుకుంటారని గ్రామస్తులు గ్రామ పెద్దలు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు,అందరు కూడా మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుకుంటున్నాము.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన శుభ సందర్భంగామోమిన్ పెట్, మర్పల్లి మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

### -మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్..!!

### -మర్పల్లి మోమిన్ పేట్ మండలాల్లో పర్యటించిన "వడ్ల నందు"..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మోమిన్ పెట్ సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, మోమిన్ పేట్ మండల పరిధిలోని మేకవనం పల్లి గ్రామంలో హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ తో, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి తో కలిసి మా శారదా హాస్పిటల్ వారి "ఉచిత వైద్య శిబిరం" మరియు "సభ్యత్వ నమోదు" కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు". అనంతరం మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, కేపీ రాజు, మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, మోమిన్ పేట్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు ఆశిరెడ్డి, లక్ష్మణ్ మల్లేష్ యాదవ్, యువ నాయకులు శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2004-2005 సం.పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయంతో భోజనశాల వద్ద మౌలిక సదుపాయాలు

### -ఏభై వేల రూపాయలతో హేండ్ వాస్ షింక్స్ ఏర్పాటు

### -ఆదివారం ఓపెన్ చేసిన పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేటి విద్యార్థులు సౌకర్యార్థం మధ్యాహ్న భోజనం సమయంలో భోజనశాల ఆవరణలో చేతులు వాస్ చేసుకునేందుకు కంచాలు శుభ్రం కడుకు నేందుకు వీలుగా శాశ్వత పరిష్కారార్థం సుమారు యాభై వేల రూపాయలతో 2004-2005 పూర్వ విద్యార్థులందరూ ఆర్థిక సాయంతో వెయ్యి లీటర్ల వాటర్ ట్యాంక్ ద్వారా హేండ్ వాస్ షింక్స్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదివారం 2004-2005 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు సమక్షంలో వాస్ షింక్స్ ఓపెన్ చేయడం జరిగింది అలాగే పాఠశాల మౌలిక సదుపాయాల్లో భాగంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాలకు సహాయ సహకారాలు అందజేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ,ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ కోరారు ఈకార్యక్రమంలో 2004-2005 పూర్వ విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయులు చప్పా సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదు చేసిన పట్టించుకోని వ్యవసాయ అధికారి

### కమిటీలతో కాలయాపన చేస్తున్న వైనం



సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : ఆమదాలవలస పట్టణంలో ఉన్న పలు ఎరువుల సాగు యాజమాన్యం రైతులకు అధికదారులకు ఎరువులను వ్యక్తీస్తున్నారు దీంతో రైతులు గగ్గోలు పెట్టే పరిస్థితి ఏర్పడుతుంది. అది కూడా ఏ ఎరువు బస్తాలు ఏదో ఒకటి లింకు 300 రూపాయలు యూరియా బస్తా కావాలంటే ఐదు కేజీలు గులుకులు కొనాలని లేదా ఐదు కేజీలు జింకు లేదా ఒక లీటర్ డి ఏ పి లిక్విడ్ బాటిల్ కొనాలని. ఏదో ఒక విధంగా లింక్ పెడుతున్నారు దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక ఎరువులే కాకుండా పురుగుల మందులు కావాలన్నా సరే వాటికి కూడా ఏదో ఒకటి లింక్ పెట్టడం అవి కూడా అధిక ధరలకు విక్రయించడం జరుగుతుంది. సన్న చిన్న రైతులకు వస్తే ఎరువులు ఉండి కూడా వారికి ఇవ్వకుండా పెద్ద రైతులకు రాజకీయ నాయకులకు వారి ఫోను ద్వారా ఇవ్వడంతో సన్న సిన్న కార్ రైతులకు అర్వులు అందకపోవడంతో చాలా ఇబ్బందులు పరిస్థితి నెలకొంటుంది. గత పది రోజుల కిందట కొందరు రైతులు ఒక డీఏపీ బస్తా అడిగితే లేదని నా దగ్గర లేదు ఇంకొక దగ్గరికి వెళ్ళని ఇంకొక దగ్గరికి వెళ్తే వేరే షాప్ కి వెళ్ళని ఏ షాపు యాజమాన్యం కూడా ఇవ్వలేదు ఆ తరువాత రెండు గంటల ఇతర మండలాలకు చెందిన ఇద్దరు రైతులు ఆటోల ద్వారా దాదాపు పది డిఏపీ బస్తాలను ఆ షాపు యాజమాన్యం ఇవ్వడం జరిగింది. దీనిపై మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన్ రావు కి ఆ వ్యక్తి ఫిర్యాదు చేశారు నేటికి పది దినాలు అయినప్పటికీ ఎటువంటి స్పందన లేదు లేకపోయింది అంతేకాకుండా కమిటీల పేరుతో మండల వ్యవసాయ అధికారి కాలయాపన చేస్తున్నారని వాళ్ళ ఆవేదన చెందుతున్నాడు ఇప్పటికైనా పై అధికారులు దృష్టి సాధించి ఇటువంటి షాపులపై చర్యలు తీసుకొని ఇకపై ఎటువంటి సంఘటన జరగకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని మండల రైతులు కోరుకుంటున్నారు .

# మంచి ప్రభుత్వం కాదిది ముంచే ప్రభుత్వం!

### -ఇచ్చిన హామీలు నెరవేర్చలేక తిరుపతి వెంకన్న స్వామిపై రాజకీయాలు

### -రాష్ట్ర సంపద అంతా మునిగి పోమే అమరావతిలో పోయడం

### -అత్యాచారాలు, హత్యలు, రాజకీయ కక్ష సాధింపులు



సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : చంద్రబాబు 100 రోజుల పాలనపై ప్రచారవిభాగం జోనల్ ఇన్ఛార్జ్ చింతాడ రవికుమార్ ధ్వజం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక సాక్ష్యాత్తు తిరుమల వెంకటేశ్వర స్వామిపై నీచ రాజకీయాలు చేసి, ఇచ్చిన హామీల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు చంద్రబాబు, ఎల్లో మీడియ కలిసి పన్నిన కుట్ర అని ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు 100 రోజుల పాలన అంతా రాజకీయ కక్ష్య సాధింపు, హత్యలు, మహిళలపై అత్యాచారాలు,అక్రమాలు, దోపిడీల తో ఉంది తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమి లేదని మరి ఇది ఎలా మంచి ప్రభుత్వం అవుతుందని, ఇది ముంచే ప్రభుత్వం అని చింతాడ రవికుమార్ అన్నారు. చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రాష్ట్ర సంపదను అంతా మునిగి పోయే అమరావతిలో పోస్తున్నారని, ఈ విషయం సాక్ష్యాత్తు ప్రపంచ బ్యాంక్ తన నివేదికలో తెలిపిందని, రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికైనా వారి దుష్ట ఆలోచనలు ,చంద్రబాబు, ఎల్లో మీడియా ఆటలను అర్థం చేసుకోవాలని రవికుమార్ అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు రాష్ట్రమంతా తిరిగి పేదలకు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని? విద్యార్థులు, రైతులు, పేదలు అంతా సంక్షేమ పథకాలు ఏవీ అందక ప్రభుత్వంపై తీవ్రమైన కోపంతో ఉన్నారని, హామీలు నెరవేర్చలేక చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేతులు ఎత్తేశారని, చంద్రబాబు విజన్ వట్టి మీడియా ప్రచారమని, అందుకే ప్రజల దృష్టి మరల్చేందుకు దేవునితో నీచ రాజకీయాలు. చేసి, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని రవికుమార్ అన్నారు. చంద్రబాబుకు ధైర్యం ఉంటే తిరుమల ప్రసాదం విషయంలో సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్ తో విచారణ జరిపించాలని అప్పుడు నిజానిజాలు బయటకు వస్తాయని రవికుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వరరావు, అన్నెపు క్రిష్ణ, రాఘవేంద్రరావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించేందుకే ఐ ఎఫ్ టి యు టి యు సి ఐ లో విలీనం

### ఐఎఫ్ టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వెంకటేష్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : దేశంలో బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించేందుకే ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టి యు సి ఐ)లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)ను విలీనం చేస్తున్నట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వెంకటేష్ పేర్కొన్నారు. వివిధ ప్రజా సంఘాల జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆదివారం వనపర్తి జిల్లా అమరచింత మండలం మార్క్స్ భవన్ లో జనరల్ బాడీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి సి వేంకటేష్ ముఖ్య వక్తగా హాజరయ్యారు.జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు, ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ప్రసాద్, జిల్లా కోశాధికారి, భవన నిర్మాణ కార్మిక సంఘస్త్ర జిల్లా ప్రధాన కార్యదర్శి సి రాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సామెలు, గణేష్, శ్రీను, ఎదుట్ల కురుమయ్య, మాక్బుల్ లు మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య గత 50సంవత్సరాలు గా కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి,లక్షల మంది కార్మికుల కూలీ రెట్లపై చర్చల ద్వారా కోర్టుల ద్వారా కార్మిక వర్గం కోసం పనిచేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో జాతీయ స్థాయి లో ఉన్నటువంటి ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టి యు సి ఐ)లో విలీనం చేయాలని ఎకభిప్రాయానికి రావడం జరిగింది. అందులో భాగంగా నే జిల్లా ప్రజా సంఘాలతో జిల్లా జనరల్ బాడీ ఏర్పటు చేయడం జరిగింది.ట్రేడ్ యూనియన్ దేశంలో 18 రాష్ట్ర లలో బలం, కార్మికులు,సభ్యత్వం కలిగిన యూనియన్ కాబట్టి అందులో విలీనం కావడం జరిగింది. అక్టోబర్ 20 న హైదరాబాద్ లో భహిరంగ సభ పెట్టి అట్టి సభలో రాష్ట్ర ఐ ఎఫ్ టి యు ను విలీనం చేయడం జరుగుతుంది. కనుక కార్మిక వర్గం అంతా కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని మన యూనియన్ ఇచ్చే పిలుపులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కురుమన్న, భక్తరాజు,కిష్టన్న,సుబ్బయ్య, గట్టమ్మ, గోవిందమ్మ, సువార్తమ్మ, అలివేల, మాస్లామని, విజయ్,రవి, మైను,సత్యన్న,జిలాని, నాగరాజు, సత్యనారాయణ, ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు వెంకటయ్య, నరేందర్, నాగన్న, రమేష్, చెన్నప్ప, చరణ్, భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, బీడీ కార్మికులు, కేజీబీవీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, రైస్ హమాలీ కార్మికులు, తదితర కార్మిక సంఘ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి మండలాల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి పర్యటన

### నాగల్ కడుమూరు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



అమరచింత /ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మండలాల్లో నేడు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పర్యటించనున్నారని ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, రాయచూరు పరమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరచింత మండలంలో ని నాగల్ కడుమూరు గ్రామంలో రూ,2,30000 రూపాయల వ్యయంతో దాతల సహాయంతో ఏర్పాటైన సీసీ కెమెరాలు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలలో మహాలక్ష్మి పథకం కింద రూ,500కే గ్యాస్ సిలిండర్ ప్రెసిడెంట్ కాపీలను లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. అనంతరం అమరచింత ఎంపీడీవో మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన పాల్గొని మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఆత్మకూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ తో పాటు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.



# చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

### కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండలంలోని మస్తీపురం గ్రామంలో కృష్ణవేణి చెరుకు రైతుల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వాసారెడ్డి ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి జీ రవి కే నారాయణ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు చంద్రసేనారెడ్డి, భగవంతురెడ్డి, రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు.బి రాజు ఆధ్వర్యంలో కృష్ణవేణి చెరుకు రైతు సంఘం మస్తిపురం గ్రామ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీకాంత్ నంగి ఉపాధ్యక్షులుగా రాజేందర్ జి మురళీధర్ కోశాధికారిగా శివారెడ్డి ప్రధాన కార్యదర్శిగా మోహన్ రెడ్డి దోస్ సహాయ కార్యదర్శులు కే రాజేష్ ఏ గోవర్ధన్ సలహాదారులుగా చంద్రసేనారెడ్డి బాలచంద్రారెడ్డి గడ్డల రామన్న వెంకటన్న మాజీ సర్పంచ్, కమిటీ సభ్యులుగా వై జనార్ధన్ కే శివన్న యుగంధర్ టి శేఖర్ రవి ముష్టిపల్లె ఆనంద్ గౌని వెంకటన్న,రాజులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ ఈ క్రింది తీర్మానాలు చేశారు.కటింగ్ ట్రాన్స్పోర్ట్ ఎద్దుల బండి అన్ని ఫోగా టన్ను చెరుకు 3500 ఇవ్వాలి లేదా గిట్టుబాటు ధర 4800 ఇవ్వాలి. రైతుల్ని గ్రూప్లుగా ఏర్పాటు చేసి యాజమాన్యం రైతు సంఘం చర్చల్లో నిర్ణయించిన ధరకే కోతలు సీరియల్ గా కోయించాలి. వేరు పురుగును పూర్తిగా నివారించి పంట నష్టం కాకుండా చూడాలి. అధిక టెన్నేజీ వచ్చే విత్తనాన్ని రైతులకి ఇచ్చి 50,60,70,80, టన్నులు వచ్చే విధంగా దిగుబడి పెంచాలి.విత్తనం చెరుకు డబ్బులు 45 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేయాలి పైసమస్యలను పరిష్కరించి యాజమాన్యం పరిశ్రమకు తగినంత చెరుకు అభివృద్ధికి కృషి చేయాలని మస్తీపురం గ్రామ కమిటీ తీర్మానాలు చేసింది.

# సత్య దేవుని సన్నిధిలో ప్రసాద్ పరిశీలన

### రైతు డైరీ నుండి నెయ్యి సేకరిస్తున్నట్లు వారు చెప్పడం జరిగింది



ఏలేశ్వరంసెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించిన భారతీయ జనతా పార్టీ నేతలు భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ గారు మరియు కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు మరియు బీజేపీ బృందం శ్రీ సత్యదేవుని సన్నిధిలో తయారు చేసే ప్రసాదంను పరిశీలించడం జరిగినది హిందువుల మనోభావాలు పై జరుగుతున్న ప్రసాదంలో వాడే నూనె మరియు నెయ్యి పదార్థాలను పరిశీలించి దేవస్థానం అసిస్టెంట్ ఈవో మరియు పి ఆర్ ఓ మరియు ప్రసాదశాల సూపర్నెంట్ ను వివరాలు అడగడం జరిగింది రైతు డైరీ నుండి నెయ్యి సేకరిస్తున్నట్లు వారు చెప్పడం జరిగింది హిందువుల ధర్మం కాపాడటం కొరకు ఈ యొక్క కార్యక్రమన్ని చేపట్టడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో అన్నవరం భారతీయ జనతా పార్టీ నాయకులు సోము సత్తిబాబు మరియు వారి అనుచర వర్గాలు శ్రీ సత్యదేవుని ప్రసాదాన్ని పరిశీలించి స్వామివారి దర్శనం చేసుకుని ఆంధ్ర ప్రదేశ్ దేవాలయాల పరిరక్షణకై ఉద్యోగులతో భక్తులతో మమేకమై హిందూ ధర్మం గురించి మాట్లాడి తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం పై వస్తున్నటువంటి ఆరోపణలను భక్తుల ద్వారా విని సమగ్ర విచారణపై ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగినది.



# ఇది మంచి ప్రభుత్వం



ఏలేశ్వరం,సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం స్థానిక యం యల్ ఏ వరుపుల సత్యప్రభ ఇది మంచి ప్రభుత్వం, ప్రజా వేదికనుఏలేశ్వరం మడలం యర్రవరం గ్రామంలో నిర్వహించారు. గ్రామ టీడీపీ నాయకులు బస్వా ప్రసాద్ మైరాల కనకరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక, కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్య ప్రభ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు దీనిలో భాగంగా ఎమ్మెల్యే సత్య ప్రభ ఎన్డీఏ. కూటమిప్రభుత్వము వంద రోజుల పాలన విజయానికి సూచనగా కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరం ఎన్డీఏ. ప్రభుత్వం వంద రోజుల పాలన గురించి ప్రజలకు వివరించారు. స్థానిక ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు, ఎన్డీఏ శ్రేణులతో పొలంబడి పోస్టర్లను ఆవిష్కరించారు.యం యల్ ఏ సత్యప్రభ నాయకుల వెంట గ్రామములో కలియ తిరుగుతూ ప్రజా అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జనసేన ఇన్ఛార్జ్ వరుపుల తమ్మాయబాబు, మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, జ్యోతుల పెదబాబు, సూతి బూరయ్య,సింగలి దేవి సత్తిరాజు,కొల్లా శ్రీనివాస్, గంగిరెడ్ల మణికంఠ, తోటవెంకటేస్వరరావు,బుద్ధ బ్రదర్స్, జిగటాపు సూరిబాబు,పలివేల శ్రీను,అన్ని మండల శాఖల అధికారులు, ఎన్డీఏ. శ్రేణులు, పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.



# వంద రోజులలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

### ఇది మంచి ప్రభుత్వం టిడిపి నాయకులు



రేపల్లె సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : నియోజకవర్గంలోని నిజాంపట్నం మండలంలోఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బొర్రావారిపాలెం సచివాలయం ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా ఇచ్చేశారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ కేశన నాగ ముత్యాలమ్మ సోమయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు యువతకు అండగా మెగాడీఎస్సీతో 16437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ , అదేవిధంగా 3000 నుండి 4000 పెన్షన్ పెంచటం, ప్రతి నెల ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వటం ,పేదల కోసం ఐదు రూపాయలకే ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మరి విజయవాడ నగరం వరదలతో విలవిలఆడుతున్నప్పుడు పదిరోజులపాటు బస్సులో ఉండి నిద్రహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా చంద్రబాబు కాపాడున్నారు . తెలుగుదేశం పార్టీ నాయకుడు బొర్రాసాంబశివరావు మాట్లాడుతూ మన రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ రేపల్లె గడ్డను పెనుమూడి కరకట్ట తెగకుండా రెయింబవళు ్ళ నిద్రాహారాలు మాని రేపల్లె ప్రజానికానికి ఎలాంటి నష్టం జరగకుండా కాపలా కాశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సచివాలయ కార్యదర్శి వీరాస్వామి, మట్టా శ్రీనివాసరావు కృష్ణారావు వీఆర్వో సుభాని రత్నబాబు, శ్రీరామ్మూర్తి ,సింహ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద ను నివారించండి



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో రోజురోజుకు గ్రామ సింహాలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. పట్టణంలోని బీసీ కాలనీలో రాత్రి పగలు తేడా లేకుండా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ కనపడ్డ వారిపై దాడులు చేస్తున్నాయి. చిన్నపిల్లలు వృద్ధులు అనే తేడా లేకుండా కుక్కలు దాడి చేయడంతో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి తమ కాలనీలో కుక్కల బెడదను నివారించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

## ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ కు సానుభూతి తెలిపిన వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ డాక్టర్ గణేష్



రేపల్లె సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్ తల్లి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మన ప్రియతమ నేత రేపల్లె నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూర్ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ తల్లి లేని లోటు ఎవరు తీర్చలేనిదని ధైర్యం తెచ్చుకొని జీవితం కొనసాగించాలని రత్నప్రసాదుకు సూచించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గ్రామ సర్పంచ్ బుడ్డయ్య మరియు రాజశేఖర్ సుబ్బారావు నాగేశ్వరావు రమేష్ శ్రీరామ్మూర్తి గారు రామారావు మాజీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతుపోయిన వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ కాశీ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్ కార్యాలయం ఒక వ్యాపార కేంద్రం



నార్పల సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఒక వ్యాపార కేంద్రంగా మారినదని ప్రజలు వాపోతున్నారు. చిన్న స్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి ఉద్యోగి వరకు లంచం తీసుకోనిదే ఏ పని జరగదని ప్రజలు వాపోతున్నారు. ఒక రైతు తన పొలానికి సంబంధించిన పట్టా దారు పాసుపుస్తకం పొందాలంటే ఎంతమంది ఉద్యోగులకు ఎంతెంత ముట్ట చెప్పాలో అని రైతు భయపడుతున్నాడని రైతులంటున్నారు. జనన ధ్రువీకరణ పత్రం కావాలన్నా, మరణ ధ్రువీకరణ పత్రం కావాలన్నా, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ కావాలన్నా, ఓ బి సి సర్టిఫికెట్ కావాలన్నా, పట్టాదార్ పాస్ పుస్తకం కావాలన్నా, ప్రభుత్వ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్న, ఆఖరికి సర్టిఫికెట్స్ మీద తహసిల్దార్ రబ్బర్ స్టాంప్ వేయాలన్నా కూడా లంచం ఇవ్వందే వేయరు. ఏ దానికి ఎంత అని పైరవీల గురించి మాట్లాడటానికి తహసిల్దార్ కార్యాలయ సిబ్బందినే మధ్యవర్తులుగా మార్చుకొని పైస్థాయి అధికారులు పైరవీలు తీసుకుంటున్నారు. పైరవీలు ముట్టజెప్పితే ఎటువంటి డాక్యుమెంట్స్ అయినా, ప్రభుత్వ ఇళ్ల స్థలాలైనా, ఎన్నో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న పొలాల పట్టాదారు పాసుపుస్తకాలైన ఈ కార్యాలయంలో ప్రజలు మాట్లాడుకుంటున్నారు. జీతాలు తీసుకుంటూ సక్రమంగా తమ విధులను నిర్వర్తించకుండా, నిజాయితీగా తమ విధులను నిర్వర్తించకుండా నోరులేని సామాన్యుల మీద ఎక్కడా లేని రూల్స్ అప్పటికప్పుడు పుట్టుకొస్తాయని రైతులు తమ బాధలను వెళ్లగక్కుతున్నారు.

## వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

### రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం



రేపల్లె సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మేనేజ్మెంట్ మరియు శ్రీమతి జాగర్లమూడి లక్ష్మీ పద్మావతి (మాజీ మంత్రివర్యులు కమర్షియల్ టాక్సెస్ ఏపి, మహిళా మండల్ ప్రెసిడెంట్ ,చీరాల) సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు వరదల కారణంగా దెబ్బ తిన్న రేపల్లె మండలం ,పెనుమూడి గ్రామంలో 160 కుటుంబాలకు దుప్పట్ల పంపిణ చేశారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి కలకత్తా విభజన ఉన్న కుటుంబాలకు నివేషణ స్థలాలు మంజూరు చేసి వారిని అక్కడనుండి తొలగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు ప్రతిసారి వరదలు వచ్చిన ప్రతిసారి అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరదల వలన తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు కోలుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని దీనికి శాశ్వత పరిష్కారం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ఈ కార్యక్రమం స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు...

## నూతన మత్స్యకార సంఘం ఏర్పాటు,



పటాన్చెరువు నియోజకవర్గం, సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : దాదిగూడెం నూతన మత్స్యకార సంఘం ఏర్పాటు.. 5 కుంటలు కేటాయింపు.. నీలం మధు చేతుల మీదుగా నూతన సంఘం పత్రాలు అందుకున్న మత్స్యకారులు.. 20 సంవత్సరాల సమస్య పరిష్కారం చేసుకున్న ఊట్ల దాదిగూడెం గ్రామస్తులు... జిన్నారం మండలం ఊట్ల గ్రామపంచాయతీలో గల మత్స్యశాఖ సంఘంలో 20 సంవత్సరాల నుంచి నడుస్తున్న సమస్యకు రెండు గ్రామాల ప్రజలు పరిష్కారం చేసుకున్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ను చిట్కుల్ ఎన్ ఎమ్ ఆర్ కార్యాలయంలో సంఘం సభ్యులు కలిసి ఆయన చేతుల మీదుగా ఊట్ల మత్స్య శాఖ సంఘం నుంచి ఐదు కుంటలను దాదిగూడం గ్రామనికి సంబంధించి నూతనంగా ఏర్పాటు అయిన మత్స్యశాఖ సంఘం సభ్యులు పత్రాలు అందుకున్నారు. పూర్తి ప్రక్రియకు సహకరించిన నీలం మధు ముదిరాజ్ కి మత్స్యకార సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల సింగిల్ విండో మాజీ ఛైర్మెన్ గడ్డపోతారం మాణిక్యరావు ముదిరాజ్ , సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, దాదిగూడం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దాది రమేష్ ముదిరాజ్, సంఘం నాయకులు బొగురు సత్యనారాయణ, పూజారి శ్రీనివాస్,గంగు బిక్షపతి,దాది శ్రీనివాస్, కొరవి దేవేందర్, బిక్షపతి ,బిక్షపతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన ప్రైవేటు ఉపాధ్యాయుడు ఫరీద్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : ప్రైవేటు పాఠశాలలో సుదీర్ఘ కాలం పాటు ఉపాధ్యాయులుగా కొనసాగిన వారిని సాహితీ కళావేదిక ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీకి చెందిన ఫరీదులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాజీ జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి ఫరీద్ కు ఉత్తమ అవార్డును అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న వారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించినందుకు ఫరీద్ సాహితి కళావేదిక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అరాచకానికి ఆది.. అంతం జగనే

-తవ్వేకొద్దీ జగన్ అరాచక పాలన సృష్టించిన సంక్షోభం తెలిసి వస్తోంది

-స్వలాభం కోసం స్వామివారితోనే ఆటలు

-చంద్రబాబుతో చేతల ముఖ్యమంత్రి అని, ఇది వందరోజుల పాలనలో నిరూపణ అయింది

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం 11వ డివిజన్ పరిధిలో "ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా వ్యవహరించి నందిగామ ను నాశనం చేశారన్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన వ్యక్తి చివరకు పశు సంవర్ధక శాఖకు బదిలీ అయ్యారని, ఇప్పుడు ఆయన బాధ్యతలు నిర్వహిస్తారా లేదా రాజీనామా చేస్తారా సవాల్ విసిరారు. గతంలో ఇతను అధికారి కంటే వైసీపీ కార్యకర్తగా వ్యవహరించి నందిగామను సర్వనాశనం చేసి అభివృద్ధికి దూరం చేశారని మండిపడ్డారు. ప్రజల మౌలిక అవసరాలపై కూటమి ప్రభుత్వం దృష్టిపెడుతుందని, విగ్రహాలను అటు ఇటు మార్చే పని కూటమి ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. గతంలో మొండితోక వసూల్ బ్రదర్స్ లేని మంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం గురించి మాయమాటలు చెప్పారని నేడు భూతద్దాలు వేసిన వాటి జాడ లేదన్నారు. అదే కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే పంచాయతీలకు నిధులిచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. అలాగే పింఛనదారులకు పింఛన పెంచిందని, ఉద్యోగుల కు ఒకటోతారీఖునే జీతాలు అందిస్తోందని, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ విడుదల చేసిందని, పేదల ఆకలి తీర్చేందుకు రూ.5కే భోజనం పెట్టేందుకు అ న్నాక్యాంటీన్లను ప్రారంభించిందని తెలిపారు. ఇక దీపావళి నాటికి ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి ప్రజా రాజధానిగా విరాజిల్లాబోతుందని స్పష్టం చేశారు. అధిక వర్షాలు వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరిని వారితోపాటు సహకరించిన అధికారులందరికీ సౌమ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో చేసుకుందామని స్పష్టం చేశారు.

## స్వర్ణ యుగముల నూరి దినాల పరిపాలన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



టీ.నరసాపురం సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి నర్సాపురం మండలం అల్లంచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల వద్ద నుండి పలు వినతులను, ఫిర్యాదులను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలను ప్రజలతో పంచుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పలు హామీలని నెరవేర్చామన్నారు. పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాలు , ఉద్యోగులకి 1వ తేదీన జీతాలు , పెంచిన ఫించన్ పంపిణీ , అన్నా క్యాంటీన్ లు ప్రారంభం ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. విజయవాడలో ప్రకృతి విపత్తు కారణంగా నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు తో సహా అధికార యంత్రాంగం మొత్తం కలిసి పనిచేసింది అన్నారు. వరదల అనంతరం ప్రభుత్వం నష్టపోయిన ప్రజలని ఆదుకునేందుకు వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిందన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం అని ప్రజలకు తెలిజేశారు . ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజి శాసనసభ్యులు గంటా మురళి ,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం కన్వీనర్ బోరగం శ్రీనివాస్ మండల అధ్యక్షులు అడపా నాగరాజు మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు మాజీ జెడ్పిటిసి నల్లూరి చరపతిరావు, మాజీ ఎంపీపీ శీలం వెంకటేశ్వరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్, జయవరపు శ్రీరామ్ మూర్తి, టిడిపి మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, సర్పంచ్ నారిని వెంకట్రావు, బిజెపి మండల అధ్యక్షులు, హరిబాబు, బిజెపి రాష్ట్ర నాయకులు, యుగంధర్, జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ నవీన్, టిడిపి నాయకులు గంట సతీష్ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## స్వచ్ఛత హీ సేవ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన :

### పంచాయతీ కార్యదర్శి ఎస్.సతీష్



జీలుగుమిల్లి సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : చిత్తూరు జిల్లా దర్భ గూడెం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆదివారం మధ్యాహ్నం జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్. సతీష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో మురుగునీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలపైన బహిరంగ మలమూత్ర విసర్జన పైన అవగాహన కల్పించి స్వచ్ఛభారత్ దినోత్సవం ప్రజల భాగస్వామ్యంతో వేడుకగా జరగాలన్నారు. శ్రమదానాలు కూడా నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరిచి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు , సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఉపాధ్యాయ క్రికెట్ పోటీలను ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : స్థానిక గుర్రంపాలెం రోడ్ లో బాలాజీ రైస్ మిల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో ఆదివారం యుటిఎఫ్ కాకినాడ జిల్లా కార్యదర్శి పరాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ) మాస్టర్ ఎస్ వీరబాబు ఆధ్వర్యంలో టీచర్స్ ఒలింపిక్స్ లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు అందరూ కలిసి ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహించి క్రీడా స్ఫూర్తి చాటుతున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో ,తెలుగుదేశం నాయకులు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, రుచి హెూటల్ అధినేత నాగేంద్ర చౌదరి, మారిశెట్టి రాధా, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, కిర్లంపూడి, జగ్గంపేట, గండేపల్లి శాఖల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలి.

-విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి.

-ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల.




కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలని , విశాఖ ఉక్కు కు సొంత గొనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు, రంగవల్లి నగర్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రానికి గుండె లాంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ప్రైవేటీకరణ ఆపాలని గత 1315 రోజులుగా విశాఖ నగరంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మికులు పోరాడుతున్న, ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెడుతున్నారన్నారు.మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఫ్యాక్టరీని దారదత్తం చెయ్యడానికి ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. మూడు బ్లాస్ట్ ఫర్నీసులకు గాను రెంటిని మూతపెట్టి, ఉద్యోగస్థుల్ని వెళ్ళగొట్టేపనిలో విఆర్ఎస్ పేరుతోనే, డిప్యూటేషన్ పేరుతోనూ వేలాది మందిని బయటికి నెట్టే ప్రక్రియ ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే విశాఖ ఉక్కు పరిశ్రమను నష్టాల్లోకి నెట్టు వేస్తున్నారని విమర్శించారు., ప్రైవేటు ఉక్కు ఫ్యాక్టరీలకీ సొంత గనులు కేటాయించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాభాల బాటలో నడుస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి మాత్రం నేటికి సొంత గనులు కేటాయించలేదన్నారు.మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రైవేటీకరణ పనుల్ని వేగవంతం చేస్తుందన్నారు. తక్షణమే విశాఖ ఉక్కు ప్రైవేటీకర్ణ ను ఆపాలని, విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలని ఫ్యాక్టరీ కి అవసరమైన ముడు సరుకులను కేటాయించాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకుని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు కుంచె చి అంజిబాబు, దేవి, అర్జును తదితరులు నాయకత్వం వహించారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేద్దాం

### ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : ఆత్మకూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక మున్సిపాలిటీలో మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రానున్నారని ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ అధ్యక్షులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సేవాదళ్ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈర్లదిన్నె శ్రీను మండల కాంగ్రెస్ నాయకులు మనీ వర్ధన్ రెడ్డి ఆత్మకూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగా వంశి ఆత్మకూర్ పట్టణ మైనార్టీ యూత్ అధ్యక్షుడు ఎండి రఫిక్ కాంగ్రెస్ నాయకులు రవికాంత్ షంషేర్ గంగాధర్ రమేష్ యాదవ్ అంజి రవికుమార్ బుచ్చన్న జహంగీర్ నవీన్ సాయిచరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి హెచ్ఎం పాడు ఎస్సైలను కలిసిన జర్నలిస్టులు




కనిగిరి సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :కనిగిరి, హానిమంతునిపాడు మండల పోలీస్టేషన్లలో ఇటీవల నూతనభాద్యతలు చేపట్టిన సబ్ఇన్స్పెక్టర్స్ టి శ్రీరామ్ మరియు కె మాధవరావులను హనుమంతునిపాడు, కనిగిరికి చెందిన పలువురు పత్రిక విలేకర్లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేలేకర్లు వారిఇరువురిని దుస్స శావాలతో సత్కారించారు.ఎస్సై లను కలిసిన వారిలో జనంరిపోర్టర్ దినపత్రిక కనిగిరి అర్సీఇంచార్జి చీకటి సుబ్బయ్య, పల్నానాటి సాక్షి అర్సీఇంచార్జి ఆంద్రమనోహర్, అస్త్రం దినపత్రిక ఎడిటర్ మురళి, టైమ్స్ నౌ నియోజకవర్గం ఇంచార్జి ప్రసాద్, మూలే శ్రీను, కేసరి రాజశేఖర్ తదితరులు ఉన్నారు

## వరద బాధితులకు విరాలాలు సేకరించి ఇచ్చిన తుమ్మగూడెం ఉర్దు పాఠశాల...



చాట్రాయిసెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) :ఏలూరు జిల్లా చాట్రాయి నూజివీడు నియోజకవర్గం చాట్రాయి మండలంలోని తుమ్మగూడెం ఉర్దు పాఠశాల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 5 వేలరూపాయలు విరాళాలు సేకరించి గ్రుహ మరియు సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధికి ఐదు వేలు చెక్కు ఆదివారం అందించినట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు గంపా వెంకట్రావు పత్రికా ప్రఖటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో విరాలాలు సేకరించిన విద్యార్థులకుఅందుకు సహకరించిన ఎస్ఎం సి చైర్మన్ షేక్ హసీనాకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు.

## ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరండి
### దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : వడ్డేపల్లి ఇంట్లో ఆదివారం రోజున భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేపు అనగా 23 సోమవారం రోజున భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులతో కలిసి హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ ఆఫీసు ముందు ముందు ధర్నా కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ రంగ కార్మిక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నిరసన తెలుపనున్నట్లు తెలియజేశారు భవన నిర్మాణ రంగ కార్మికుల డిమాండ్స్ న్యాయమైనవి అని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని, ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. వలస కార్మికుల చట్టాలను రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలి, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలి, బోర్డు నిధులు దుబారా కాకుండా ఖర్చు చేయాలి ఇతర శాఖలకు బోర్డు నిధులు మళ్ళించరాదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన 1 లక్ష మోటారు సైకిల్స్ ను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన కార్మిక భవనాల స్థలాలలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్మికులు ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, వివాహ కానుకలను రూపాయలు 1లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్లు, గృహవసతి, కార్మిక అడ్డాలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వేలాది క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ. డి సి ఎల్ .జూనియర్ అసిస్టెంట్. పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణ లపై రెండు శాతం సెస్ వసూలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు, టీ బీ ఎన్ ఆర్ కే ఎస్ నాయకులు ఇంజాల మల్లేశం, నాయిని రవి ,తేలు సారంగపాణి. పాలడుగుల శివకుమార్. సిరికొండ బిక్షపతి పానుగంటి కొండన్న, ప్రసాద్, చార్లెస్ బాబు, శ్యామ్ తదితరులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నాయి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : వరంగల్ జిల్లా 5 రిపోర్టర్ బండి రవీందర్ యొక్క తండ్రి అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి మనోధైర్యంతో ఉండాలని కోరుకుంటూ బండి కుమారస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్,మాల మహానాడు అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ దావ రవి,జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు కుమారస్వామి, మాల మహానాడు జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి తండ్రి శ్రీనివాస్,రిటైర్డ్ టీచర్ వేల్పుల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై సిఐ, ఎస్సై



హనుమంతునిపాడు సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : రౌడీషీటర్లు పాత కక్షలు విడనాడి సత్ ప్రవర్తన కలిగిఉండాలని కనిగిరి సిఐ ఖాజావలి హనుమంతునిపాడు ఎస్సై కె మాధవరావులు అన్నారు. హనుమంతునిపాడు మండలానికి చెందిన పలువురు రౌడీషీటర్లకు ఆదివారం వారు కౌన్సిలింగ్ ఇచ్చారు.గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగ పరిష్కరించు కోవాలన్నారు. క్షణిక ఆవేశంతో కొట్లాడుకొని ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని హితువు పలికారు. రౌడీషీటర్లు ప్రవర్తనను మార్చుకోకపోతే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు

## రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రేండ్ల శారద కుమారస్వామి దంపతుల ఆధ్వర్యంలో
### 76 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ.....



రామగుండం సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో రేండ్ల శారద కుమారస్వామి దంపతుల ఆధ్వ ఉచిత కుట్టుమిషన్ చివరి బ్యాచ్ కు రేండ్ల శారద- కుమారస్వామి దంపతుల ఆధ్వర్యంలో... 76 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ కల్పించి, అనంతరం వారికి కత్తెరలను టేప్ లు అందజేశారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగు వేయాలని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఆదాయం సమకూర్చుకునే విధంగా తన వంతుగా కృషి చేస్తానని, ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి అవకాశాలను కలిపించి ఉన్నత స్థాయికి ఎదిగే తందుకు దారులు వేసిన నందుకు గాను రేండ్ల శారద కుమారస్వామి ని మహిళలు కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేండ్ల మధుసూదన్, రౌతు శివ పటేల్, బూస జగన్,బూస బాపు బూడిద సంపత్,గోకుల్ నాగర్ యూత్ అధ్యక్షులు చిగురు సూర్యం, జంగిలి ఓంకార్, రొడ్డ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వాన్ని బలపరచండి
### బిజెపి ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం



నందలూరు, సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : మండలంలోని పొత్తపి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల బిజెపి అధ్యక్షుడు ఆంధ్ర శివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డా. అరిగె రాంప్రసాద్, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక పొత్తపి గ్రామస్తుల నుండి మంచి స్పందన వచ్చిందని, భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా ఏ విధంగా పెరుగుతున్నాయో, ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి వైపు గతంలో కంటే నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఎంత వేగంగా పరిగెడుతోందో స్థానిక ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ప్రపంచమంతా తలకిందులై అల్లాడిపోతే మనదేశం మాత్రం అమెరికాకు సైతం మందులు సరఫరా చేసే స్థాయిలో నిలిచింది. అదేవిధంగా దేశంలోని 130 కోట్లమంది జనాభాకు ఉచితంగా కోవిడ్ వ్యాక్సిన్ ను ఉచితంగా ఇవ్వడమే కాకుండా ప్రపంచంలోని ఎన్నోదేశాలకు కొవిడ్ వాక్సిన్ సరఫరా చేయగలిగింది అంటే దానికి కారణం నరేంద్ర మోడీ నాయకత్వమే. అదేవిధంగా ఇప్పటికి పేద ప్రజలకు ఉచితంగా బియ్యం, ఇంటింటికి కుళాయి కనెక్షన్, గ్రామగ్రామాన సీసీ రోడ్లు, ఇంటింటికి మరుగుదొడ్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు మోడీ హయాంలో జరిగుతున్నాయన్నారు. మోడీ లక్ష్యం 2047 కల్లా ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టి ప్రపంచంలో మొదటి మూడు దేశాలలో ఒకటిగా నిలబెట్టాలి అనే దృఢ సంకల్పం. దీన్ని నెరవేర్చాలంటే ప్రతిఒక్కరూ కేంద్రంలో మోదీ ని బలపరచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మురళి మండల యువమోర్చా నాయకులు చుక్కా శ్రీనివాసులు, జయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతా....
### ఎమ్మెల్యే బండారు శ్రావణి



నార్పల సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలన దక్షతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. రాష్ట్రం సంక్షోభం నుండి అభివృద్ది వైపు అడుగులు వేస్తోందని, 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు యువకున్నిలా పనిచేస్తూ యువ ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తినిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని చామలూరు గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు ఆదివారం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఆలం నరసానాయుడుకు టిడిపి శ్రేణులు ఘన స్వాగతం లక్షల నిర్మాణ వ్యాయామంతో సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామసభలో ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి పాల అయిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో ప్రచార ఆర్భాటం తప్ప, రాష్ట్రంలో అభివృద్ధి కనిపించకుండా పోయిందన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు కూడా వేయించలేని పాలన జగన్ రెడ్డి చేశారని ,4 వేల, 500 కోట్ల రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే పింఛన్ మొత్తాలను పెంచి లబ్ధిదారులకు అందించారని తెలిపారు. వచ్చే నెలలో కొత్తవారికి పింఛన్లను అందిస్తామని, అనర్హులను గుర్తించడం కూడా జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, సాగునీరు లోటు లేకుండా చేస్తామని, 23వ తేదీ నుండి సాగునీరు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో 100 ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు వస్తాయని భరోసాను చంద్రబాబు ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట్ నరసానాయుడు, మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు, ఆకుల అనిల్, ఆకుల తేజ, జి సి బాబు, వెంకటం పల్లి సాయినాథ్ రెడ్డి, మదమంచి ప్రతాప్ చౌదరి, ఆలం నాగార్జున నాయుడు, మైనార్టీ నాయకులు జాఫర్ వలి, గూగూడు రాజన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేణు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల లోకనాథ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సాలెహ పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో ఆలూరు అమ్మ తల్లి పోతురాజు తిరునాళ్ల మహోత్సవం.



పొన్నూరు సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న ఆలూరు అమ్మ తల్లి పోతురాజు తిరునాళ్ల మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయాన్నే అమ్మవారిని వేదమంత్రాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం తిరునాళ్ల మహోత్సవం ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ ని అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి నైవేద్యాలు సమర్పించి పూజల అనంతరం మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పొన్నూరు పట్టణంలో కమిషనర్ రమేష్ బాబు సుడిగాలి పర్యటన..





పొన్నూరు సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదివారం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. గుంటూరు బస్ స్టాండ్ , ముబారక్ నగర్, సాంబశివ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. సచివాలయ శానిటరీ అధికారులు పారిశుద్ధ్యం మెరుగుపరచాలని హెచ్చరించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేసే విధంగా విధులు నిర్వహించి పట్టణంలో ఎటువంటి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సాంబశివ నగర్ లో ఉన్న సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయ సిబ్బందితోపాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లోఅత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులకు ఘనంగా సన్మానం
### తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి గ్లోబల్ షో టో ఖాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు దమ్ముక కామ్ సెటోరియా కరాటే వారి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ ఆదివారం రోజున కరీంనగర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొన్న హుజురాబాద్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి వివిధ స్థాయిలలో గెలుపొందడం జరిగింది ఈ సందర్భంగా హుజురాబాద్ లోని స్థానిక న్యూ కాకతీయ హై స్కూలులో ఈరోజు అనగా తేదీ 22 9 2024 రోజున ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులైన చిన్నారులను విద్యతో పాటు కరాటే శారీరకంగా మానసికంగా ఉన్నతులుగా తయారు చేయడమే కాకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడంతోపాటు రేపటి సమాజానికి కావలసిన ఉత్తమ భావిభారత పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతుందని తెలుపుతూ కరాటే ముఖ్యంగా నేటి సమాజంలో ఆడపిల్లలు తమను తాము ఏ సమయంలోనైనా రక్షించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలియజేస్తూ ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు పొందడానికి మార్గదర్శకులుగా నిలుస్తున్న ఎస్కే జలీల్ ని విద్యార్థులను అభినందించారు అనంతరము బహుమతులు పొందిన విద్యార్థులను మెడల్స్ శాలువాలతో కార్యక్రమంలో పాల్గొన్న గ్లోబల్ షో టో కాన్ కరాటే డు ఇండియా గౌరవాధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెండవ వార్డ్ కౌన్సిలర్ యాదగిరి నాయక్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాజీపేట శ్రీనివాస్ అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్ హుస్సేన్ జ్యోతి రావు పూలే కమిటీ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ లీడర్ మొహమ్మద్ ఆలీమ్ ఎర్ర బజ్జు నారాయణ మరియు మహమ్మద్ సలీం తదితరులు ఘనంగా సత్కరించారు

## బిజెపి ఆన్లైన్ సభ్యత్వం గడపగడపకు
### 179వ పోలింగ్ బూత్ అధ్యక్షుడు ముకుంద సుధాకర్ ఆధ్వర్యంలో



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట పట్టణంలోని 179వ పోలింగ్ బూత్ అధ్యక్షుడు ముకుంద సుధాకర్ పటేల్ ఆధ్వర్యంలో బిజెపి ఆన్లైన్ సభ్యత్వం ఇంటింటికి తిరుగుతూ చేయడం జరిగింది.ప్రపంచ దేశాల్లోకెల్లా భారతదేశ లో ముందు ఉందని అది కేవలం బిజెపి వల్లే సాధ్యమైందని, బిజెపి పార్టీకి సామర్థ్యం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గా కృషితో సాధ్యమైందని, ప్రజలకు కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు అందుబాటులో ఉండాలంటే మీ ఫోన్ ద్వారానే ఆన్లైన్ సభ్యత్వం చేస్తే ప్రభుత్వం చేస్తున్న పథకాలు మీ ఇంటికి చేరవేశ ప్రయత్నం జరుగుతుందని బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ (179) పోలింగ్ బూత్ లో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వాన్ని కోరారు.

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్- మనాలి దంపతుల కుమారుడు నిదిష్ ఠాకూర్ పుట్టినరోజు సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేసిన పలువురు మంత్రులు....



రామగుండం సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : గోదావరిఖని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్– మనాలి దంపతుల కుమారుడు నిదిష్ ఠాకూర్ పుట్టినరోజు సందర్భంగా పలువురు మంత్రులు, శాసనసభ్యులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిదిష్ ఠాకూర్ కు స్వీట్లు తినిపించి, పుట్టిన రోజు సందర్భంగా దీవెనలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి, ధర్మపురి శాసనసభ్యుల చింతకుంట విజయ రమణారావు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు పలువురు శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని దీవించారు.



## సిఐ, ఎస్సైలను కలిసిన వైసీపీ నాయకులు



కనిగిరిసెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : కనిగిరి సర్కిల్ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలి హనుమంతునిపాడు సబ్ఇన్స్పెక్టర్ కె మాధవరావును హనుమంతునిపాడు వైసీపీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని నాయకులు దుస్స శాలవాలతోపాటు పూలమాలలతో సత్కారించారు. సిఐ మరియు ఎస్సైలను కలిసిన వారిలో వైసీపీ మండలపార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి గాయం బాలరామిరెడ్డి, హనుమంతునిపాడు సర్పంచ్ కత్తి రాజారావు పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన
### బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన డాక్టర్ తిరుపతి



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామంలోజనవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని సురక్ష హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జమ్మికుంట సురక్ష హాస్పిటల్ డాక్టర్ తిరుపతి 130 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటిని మురికి గుంటల్లో నిలువ ఉంచరాదని ప్లాస్టిక్ పైపు ముక్కలను చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ బాటిల్లను మురికి కాలువల్లో వేయరాదని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ డాక్టర్ తిరుపతి, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, మాజీ ఎంపీపీ దొడ్డే మమత దుర్గప్రసాద్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ రామరాజు, సింగిల్ విండో డైరెక్టర్ కుమార్, వైద్య సిబ్బంది అనిల్, కుమార్, సల్మాన్, పాషా, సిస్టర్ పల్లవి, బాలవికాస కోఆర్డినేటర్లు కే సుమలత, ఎ స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# మంచి వ్యవసాయ పద్ధతుల పొలంబడి





హాలహర్వి : హాలహర్వి రైతు సేవ కేంద్రం పరిధిలో హాలా హర్వి గ్రామములో అంజయ్య పొలంలో మంచి వ్యవసాయ పద్ధతుల పొలంబడి నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి మరియు నాణ్యమైన దిగుబడి దీని ద్వారా రైతుకు ఆదాయం ఎక్కువగా వస్తుందని రైతులు తెలియజేయడమే జరిగింది.. విచక్షణారహితంగా ఎరువులు మరియు పురుగుమందులు వాడటం ద్వారా భూమి మరియు వాతావరణం కాలుష్యం అవ్వడమే కాకుండా రైతు కూడా అనారోగ్య పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని రైతులకు తెలియజేయడం జరిగింది.. రైతులు ఇప్పటి పరిస్థితుల్లో కషాయాల ద్వారా పశువుల పేడ ద్వారా వ్యవసాయం చేసుకుంటే మంచి గిట్టుబాటు ధర మంచి నాణ్యత వస్తుందని తెలియజేయడం జరిగింది.. కొర్ర పొలంబడి ద్వారా ఇలా 14 వారాలు క్లాసులు తీసుకొని ర రైతులకు మంచి వ్యవసాయ పద్ధతి పొలంబడి ద్వారా పంటలను ఎలా దిగుబడి తీసుకోవాలి తెలియజేయడం జరిగింది.

# ఇది మంచి ప్రభుత్వం



హాలహర్వి మండలం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ సమక్షంలో హాలహర్వి మండలం పర్యటన కార్యక్రమం లో భాగంగా కూటమి



ప్రభుత్వం 100రోజులపాలనలో సాధించిన విజయాలు, తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను హాలహర్వి టౌన్ నందు ప్రజలకు లిఆలూరు ఇంచార్జి వీరభద్ర గౌడ్ వివరించడం జరిగింది. నందు చెట్లు నాటడం జరిగింది. తర్వాత నందు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు,కార్యకర్తలు అలాగే క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇంచార్జిలు మరియు తెలుగు యువత, , నందమూరి,నారా, అభిమానులు వివిధ హెూదాలలో ఉన్న ప్రతి ఒక్క నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో రెండు చోట్ల అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర రెడ్డి



ఎమ్మిగనూరు ప్రతినిధి : ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర రెడ్డి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్, శ్రీనివాస సర్కిల్ కూడళ్లలో 5 రూపాయలకే అన్నం పెట్టె అన్నా క్యాంటీన్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని నిరుపేదల ఆకలి కష్టాలు తీరనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదల ఆకలిని తీర్చడానికి అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించారని పేర్కొన్నారు. ఇక నుండి ఎమ్మిగనూరు పట్టణంలో యాచకులు, నిరుపేద విద్యార్థులు, రైతులకు కేవలం 5 రూపాయలకే ఉదయం టిఫిన్, మధ్యానం మరియు రాత్రి కడుపునిండా భోజనం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పరిసర పల్లెల్లో ఉండే నిరుపేద విద్యార్థులు, కోచింగ్ తీసుకునే నిరుద్యోగులు, వ్యవసాయ పనులు నిమిత్తం పట్టణానికి వచ్చే రైతులు ఇక నుండి వందల రూపాయలు చెల్లించి భోజనం చేసే అవసరం లేదని కేవలం 5 రూపాయలకే రుచికరమైన భోజనం అన్నా క్యాంటీన్ ద్వారా అందిస్తున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్ ను ఎమ్మిగనూరు పట్టణంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించి నిరుపేదలతో కలిసి అల్పాహారం తీసుకొని ఆహార నాణ్యత, రుచిని పరిశీలించడం జరిగినది.

# కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా బనవాసి గ్రామంలో అభివృది పనులు గురించి వివరిస్తున్న సచివాలయం సిబ్బంది



ఎమ్మిగనూరు ప్రతినిధి :ఎమ్మిగనూరు మండల పరధిలో బనవాసి వందరోజుల కూటమి ప్రభుత్వం చేసిన పనులను గురించి మరియు చంద్రబాబు నాయుడు చేసిన పింఛన్ మరియు వరద బాధితులకు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ఎంతో మేలు చేసే వ్యక్తిగా అభివృద్ధిలో ముందుకు దసుకుపోతున్నారు మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ వందరోజుల్లో అవ్వ తాతలకువృద్ధులుకు పెన్షన్ 4000 రూ. వికలాంగులకు 6000 రూ తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందిని గ్రామ సచివాలయ ఆపరేటర్ ఉమేష్ రెడ్డి వారు మాట్లాడారు పేదలకు 5 రూపాయలకే నాణ్యమైన భోజనము అందిస్తుందిని ప్రజలకు తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బనవాసి గ్రామ సచివాలయ సిబ్బంది ఉమేష్ రెడ్డి ఏఎన్ఎం షేకన్ బీ బనవాసి గ్రామ అధ్యక్షుడు అశోక్ కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా శ్రీ గణేష్ మహెూత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యదర్శిగా మన పత్తికొండ పట్టణానికి చెందిన గోవర్ధన్ నాయుడు ఎన్నిక



పత్తికొండ : పట్టణంలోని కొత్తపేట శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయంలో శుక్రవారం వినాయక మిత్రమండలి సభ్యులు,సంఘం నాయకుల ఆధ్వర్యంలో గోవర్ధన్ నాయుడు ను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వీరు మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన వ్యక్తికి వినాయక జిల్లా కమిటీలో ప్రాధాన్యం కల్పించడం చాలా హర్షించదగ్గ విషయం అని, జిల్లా వ్యాప్తంగా శ్రీ గణేష్ ఉత్సవాలు నిర్వహించిన అనంతరం కర్నూలు జిల్లా వినాయక ఉత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యదర్శిగా మన పత్తికొండ ప్రాంతవాసి గోవర్ధన్ నాయుడును కమిటీలో ప్రకటించడం చాలా సంతోషకరమని,ఈ సదవకాశాన్ని పత్తికొండ ప్రాంతానికి ఇచ్చిన కర్నూలు జిల్లా గణేష్ ఉత్సవ సమితి కమిటీ పెద్దలకు ప్రత్యేకించి మా పత్తికొండ నియోజకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం జిల్లా నాయకత్వం నాపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు మన ప్రాంతంలో రాబోవు వినాయక ఉత్సవాలకు అందరినీ కలుపుకొని, అందరితో చర్చించి, సామరస్యంగా, శాంతియుతంగా, వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరికి సంపూర్ణంగా సహకరిస్తానని గోవర్ధన్ నాయుడు అన్నారు.

# ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మరియు వారు మిత్ర పక్షాల నేతలను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫిర్యాదుల మేరకు తక్షణమే సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి తక్షణమే విచారించి వారిని అదుపులోకి తీసుకోవాలి

-రాహుల్ గాంధీ కి ప్రజల్లో వస్తున్న మద్దతు చూడలేక బీజేపీ తన అహంకారా బుద్ధిని చూపిస్తుంది

- జే లక్ష్మి నరసింహ యాదవ్ అద్యక్షులు నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ



కర్నూలు : కర్నూల్ నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ నందు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని చంపడానికి లేదా శారీరకంగా గాయపరచడానికి బిజెపి నాయకులు మరియు దాని కూటమి భాగస్వాములు బహిరంగ బెదిరింపులకు వ్యతిరేకంగా నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ గారు మరియు కర్నూల్ పట్టణ అధ్యక్షులు షేక్ జిలానీ భాష పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు అనంతరం జే లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని చంపాలని బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్నా మోడీ , షా లు పట్టించుకోవడం లేదు ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుంది ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది ద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాల ఈ దేశంలో ఎవరు తీవ్రవాదులు ? ఏది తీవ్రవాదం ? ఈ దేశంలో అట్టడుగు వర్గాల వాళ్ళు 90 శాతం మంది ఉన్నారు వాళ్లకు అభివృద్ధి లో వాట లేదు అని చెప్పడం అని తీవ్రవాదమా ?అందరికీ సమాన అవకాశాలు ఉండాలి అని చెప్పడం తీవ్రవాదమా ? ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలి ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలను,మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ ప్రజల హక్కుల కోసం పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలకు,కులాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బీజేపీ మాట్లాడుతుంది రాహుల్ గాంధీని తీవ్రవాది అంటున్నారు రాహుల్ గాంధీ అమ్మమ్మ,నాన్న ఇద్దరు తీవ్రవాదుల చేతుల్లో బలి అయ్యారు ఈ విషయం బీజేపీ కి తెలియదా ? రాహుల్ గాంధీ ఈ దేశంలో ప్రేమను నింపిన నాయకుడు రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బీజేపీ కి లేదు బీజేపీ అంటే మతతత్వ పార్టీ బీజేపీ మత చిచ్చు పార్టీ బీజేపీ తీవ్రవాదుల పార్టీ మతాల మధ్య చిచ్చుపెట్టాలి..అందులో చలి కాచుకోవాలి.ఇదే బీజేపీ సిద్ధాంతం ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం బీజేపీ తీవ్రవాది పార్టీ అనడానికి నిదర్శనం కాదా? కేవలం అగ్ర వర్ణాలకు కొమ్ము కాయడం తీవ్రవాదం అనిపించుకోదా? అణగారిన వర్గాలను తొక్కాలని బీజేపీ చూస్తుంది ఈ దేశంలో రిజర్వేషన్లు గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదు బీజేపీ రాహుల్ గాంధీకి భయపడుతుంది రాహుల్ పాదయాత్రతో ఈ దేశంలో ధైర్యం నింపాడు బీజేపీ అంటే భారతీయ జుమ్లా పార్టీ బీజేపీ అంటే భారతీయ జూట పార్టీ , ఈ దేశంలో బీజేపీ కి మించిన వేర్పాటు వాదుల పార్టీ ఇంకోటి ఉందా ? మసీదుల మీద, చర్చ్ ల మీద, క్రిస్టియన్లు, ముస్లిం ల మీద ఊచ కోత కోసిన టెర్రరిస్టు పార్టీ ఈ బీజేపీ కాదా ? ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని చెప్పడం టెర్రరిజం అనరా? ఈ దేశంలో అగ్రవర్ణాల కొమ్ము గాస్తున్నది బీజేపీ కాదా ? కేవలం 10 శాతం మంది మీ తొత్తుల చేతుల్లోనే భారతీయ వ్యాపారం మొత్తం కేంద్రీకృతం కాలేదా? కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి పోస్టుల్లో ఎంత మంది దళిత,గిరిజనులు ఉన్నారు ? వెనుక బడిన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ 40 శాతానికి ఎందుకు తగ్గించారు ? ఓబీసీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు ఎందుకు 15 శాతానికి తగ్గించారు ? దళిత మహిళకు ప్రయోజనం చేకూర్చే కేంద్ర పథకాల నిధులను 20 శాతానికి ఎందుకు కోత పెట్టారు ? 10 ఏళ్లుగా దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు 15 నుంచి 32 శాతానికి ఎలా పెరిగాయి ? వీటికి బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి బీజేపీ నీ హెచ్చరిస్తున్నం...మర్యాదగా రాహుల్ గాంధీ కి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం మరియు వెంటనే %దీమీ% 2023 యొక్క సంబంధిత నిబంధనల ప్రకారం ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే నమోదు చేయించి వారిని తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేశాం. ఈ కార్యక్రమంలో కర్నూల్ నగర అధ్యక్షులు షేక్ జిలానీ భాష నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జాకీర్, మనపాటి శ్రీనివాస్ గౌడ, కూరువ రవి కుమార్ , రత్నం , రజాక్ భాష , అఫ్రోజ్, చెన్నయ్య , మరియు మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రికవరీ చేసిన 587 ( విలువ రూ.1 కోటి 33 లక్షల 70 వేలు ) మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ... కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్

## జిల్లా పోలీసు కార్యాలయంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం.



కర్నూలు : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల ను పోలీసులు రికవరీ చేసి ఇవ్వడం తో ఆనందం వ్యక్తం చేసిన బాధితులు.
మొదటి సారిగా సాంకేతిక పరిజ్ఞానంతో ఒకే సారి 587 సెల్ ఫోన్లు రికవరీ చేసిన కర్నూలు పోలీసులు . లింకును క్లిక్ చేసి , సెల్ ఫోన్లు పోగోట్టుకున్న బాధితులు ఆ మొబైల్ ఫోన్ వివరాలు నమోదు చేయండి. ఉచితంగా సెల్ ఫోన్ రికవరీ చేస్తాం... ఎలాంటి రుసుము లేదా ఫీజు గాని ఉండదు.

**పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.**

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండండి.**

డిజిటల్ అరెస్ట్ , ఈజీ మనీ, షేర్స్ లలో పెట్టుబడులు పెట్టండి అని ఆశ చూపించి సైబర్ నేరగాళ్ళు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. ... ఎవరు నమ్మవద్దు.... జిల్లా ఎస్పీ. శుక్రవారం కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 587 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లు ను బాధిత ప్రజలకు అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. మొబైల్స్ రికవరీ చేయడం లో సైబర్ ల్యాబ్ పోలీసుల కృషి ఎంతో ఉందన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. అటాచ్ మెంట్స్, బ్యాంకు ఎటిఎం, బ్యాంకు ఖాతాలు, సెంటిమెంట్స్, పర్సనల్ సమాచారం, ఎన్నో సేవలు మొబైల్ ద్వారా వినియోగిస్తామన్నారు. మొబైల్ పోగోట్టుకుంటే ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు వెళ్ళి పొగోట్టుకున్న సెల్ ఫోన్ వివరాలు అందజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు కృషి చేస్తారన్నారు. ఉచితంగా ఈ సేవలందిస్తామని, ఎలాంటి రుసుము ఉండదన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కర్నూలు పోలీసు ఫేస్ బుక్, ఇన్ స్ట్రా గ్రాం, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా లో సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

**డిజిటల్ అరెస్టు...**

ఇటీవల కాలంలో కొత్తగా డిజిటల్ అరెస్ట్ అనే పేరుతో సైబర్ నేరాలు ఎక్కువగా జరగుతున్నాయి. డిజిటల్ అరెస్టు అనే పేరుతో సైబర్ నేరగాళ్ళు కాల్ చేస్తారు. ఇన్ కం ట్యాక్స్ డిపార్ట్మెంట్ లేదా పోలీసులం అని చెప్పి నకిలీ యూనిఫాం ధరించి వీడియో కాల్ చేసి మాట్లాడతారు. డబ్బులు అక్రమంగా సంపాదిస్తున్నారని, మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బులు ట్రాన్ఫర్ చేస్తే అరెస్ట్ చేయము. ట్రాన్ఫర్ చేయకపోతే అరెస్టు చేస్తాము అని వీడియో కాల్ చేసి మాట్లాడుతారు. కొంతమంది బాధితులు భయపడి సైబర్ నేరగాళ్ళ బ్యాంకు ఖాతాకు డబ్బులు పంపించి మోసపోతున్నారు. అటువంటి వాటిని ఎవరు నమ్మవద్దు. ఇలాంటి ఫేక్ కాల్స్ వస్తే ప్రజలు డయల్ 100 గాని, లేదా డయల్ 112 కు గాని కాల్ చేసి సమాచారం అందించండి. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే ప్రజలు డయల్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించండి.

**నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి.**

ఈజీ మనీ, ఆన్ లైన్ షేర్స్ లలో డబ్బులు పెట్టుబడి పెట్టండి రూ. 10 లు పెట్టుబడి పెడితే రూ. 100 లు వస్తుందని ఆశ చూపించి సైబర్ నేరగాళ్ళ మోసం చేస్తున్నారు. ఎవరు నమ్మవద్దు. తెలిసినవారు తెలియని ప్రజలకు తెలియజెప్పండి. సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని అవగాహన కల్పించండి. జిల్లా ఎస్పీ కి, సైబర్ ల్యాబ్ పోలీసులకు సెల్ ఫోన్ పొగొట్టుకున్న బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఇందులో...**

**మధుసుధాకర్ కర్నూలు.**

న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ ఇంగ్లీష్ పత్రిక లో పని చేస్తున్నాను. 2023 జూన్ లో మా ఇంటిలో మా అమ్మాయి ఫంక్షన్ లో తీసిన ఫోటోలు పోయినవి. ఇంట్లో అందరం చాలా భాద పడ్డాం. ఈ మొబైల్ దొరకడం తో చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం బ్యూటీఫుల్ అని, టెక్నాలజీ ఉపయోగించి కృషి చేసిన కర్నూలు ఎస్పీ కి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృత జ్ఞతలన్నారు.

**ఉమా మహేశ్వరి - కర్నూలు.**

సచివాలయ మహిళా పోలీసుగా పని చేస్తున్నాను. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్ళినప్పుడు నా మొబైల్ ను ఎవరో తెలియని వ్యక్తులు తీసుకెళ్ళి పోయారు. ఉద్యోగం, ఎలక్షన్ విధులకు సంబంధించిన చాలా వర్క్ సెల్ ఫోన్ లో ఉండేవి. ఎలక్షన్ సమయంలో చాలా బాధపడ్డాను. కర్నూలు త్రీ టౌన్ పోలీసుస్టేషన్ లో లో ఫిర్యాదు చేయడం జరిగింది. నా మొబైల్ దొరకడం తో చాలా ఆనందంగా ఉంది. కర్నూలు పోలీసులకు కృత జ్ఞతలన్నారు.

**జాఫర్ - కర్నూలు.**

వాచ్ మెన్ గా పని చేస్తున్నాను. నౌకరి పని చేసే సమయంలో ఫోన్ పోయింది. సైబర్ ల్యాబ్ పోలీసులను సంప్రదించి లో ఫిర్యాదు చేయడం జరిగింది. నా మొబైల్ దొరకడం ఆనందంగా ఉందని ఎస్పీ గారికి కృతజ్ఞతలన్నారు.

**చిన్నరంగయ్య చనుగొండ్ల గ్రామం.**

గూడూరు మండలం, చనుగొండ్ల గ్రామం మాది. విజయవాడకి వెళ్ళే సమయంలో కర్నూలు ఆర్టీసి బస్ స్టాప్ లో మొబైల్ పోయింది. నా మొబైల్ దొరకడం ఆనందంగా ఉందని పోలీసులకు కృతజ్ఞతలన్నారు.

**ప్రవల్లిక ఈ. తాండ్రపాడు.**

గవర్నమెంట్ హాస్పిటల్ లో మొబైల్ పోయింది. నా మొబైల్ దొరకడం ఆనందంగా ఉందన్నారు. కర్నూలు పోలీసులకు కృతజ్ఞతలన్నారు. మొబైల్ ఫోన్ పోగోట్టుకున్న బాధితుడు మొదటగా చేయాల్సిన పని. ఈ లింకు ను క్లిక్ చేసి, పోగోట్టుకున్న మొబైల్ వివరాలను తెలియజేయాలి. లింక్ ను క్లిక్ చేసి మొబైల్ కాలమ్ నందు మీ పేరు,మీ జిల్లా ,మీ పోలీస్ స్టేషన్ పరిధి ,మీ మొబైల్ కు సంబంధించిన వివరాలు , మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న మొబైల్ నంబర్ కాంటాక్ట్ వివరాలు సబ్మిట్ చేయాలి. ఈ విధంగా మీరు ఫిర్యాదు చేసినచో కర్నూలు పోలీసు వారు మీ మొబైలు ను మీకు తిరిగి తెప్పించి ఇవ్వగలరని, ఈ పోలీసు సేవ కు ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితం అని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిఐలు సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం శ్రీనివాసులు, అబ్దుల్ గౌస్, కేశవరెడ్డి , సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం సిబ్బంది ఉన్నారు.

# మొక్కల సంరక్షణతోనే మనుగడ

## నగరపాలక కమిషనర్ రవీంద్ర బాబు



కర్నూలు : మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో నగరపాలక కమిషనర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిశుభ్రత, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి ఎం.విశ్వేశ్వర రెడ్డి, ఎంఈ శేషసాయి, డిఈ నరేష్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, శానిటేషన్ ఇంస్పెక్టర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ బీమ్ భరత్ ని కలిసిన నవాబుపేట మండల కాంగ్రెస్ కార్యకర్తలు

**నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ సెప్టెంబర్ 22 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండలం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆదివారం నాడు చేవెళ్ల కాంసెస్సీ ఇన్చార్జి బీమ్ భరత్ ను మరియు మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ని కలిసి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి మా మండల పరిధిలోని సమస్యలు తీర్చాలంటూ వారికి విన్నవించారు. మండలం నాయకుల ఆదేశాల మేరకు భీమ్ భరత్ మరియు రంజిత్ రెడ్డి రాష్ట్రం నాయకులం వద్దకు ఈ సమస్యను తీసుకువెళ్లి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల కాంసెస్సీ వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమండలనాయకులు, మరియు మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు మరియు వెంకటయ్య సంస్కరణ సభ లో , మరియు షాబాద్ తమ్ములే గౌతమ్ కుమారుని పుట్టిన రోజు వేడుకలలో ,మరియు వికారాబాద్ లోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ చేవెళ్ల నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు నాయకులను కలిశారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, సామ వెంకట్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వెళ్లకుండా మాజీ సర్పంచ్ రావు గారి వెంకట్ రెడ్డి, గొల్లగూడ శ్రీనివాస్ గౌడ్, వట్టిమినపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,ముబారక్పూర్ విజయ్ కుమార్ రెడ్డి, అర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్పల్లి, మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్లీన్ ఎనర్జీ రూపకల్పనకు అడుగులు

### కార్బన్ ఎమిషన్‌తో శుద్ధ ఇంధన తయారీకి పరిశోధనలు

### ఐఐసీటీ వేదికగా దేశంలోనే తొలి పరిశోధన మేథోమథన సదస్సు




పర్యావరణానికి ప్రాణ సంకటంగా మారుతున్న కర్బన ఉద్గారాలను శుద్ధ ఇంధన వనరులుగా తీర్చిదిద్దాలంటూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ) వేదికగా జరిగిన జాతీయ స్థాయి మేథోమథన సదస్సుతో తొలి అడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా కాలుష్య కారకాలను సహజ సిద్ధమైన, పర్యావరణహితమైన ఇంధన వనరులుగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఇప్పటికే బీహెచ్‌ఈఎల్ వంటి సంస్థతో ఐఐసీటీ గాలిలో ఉండే కర్బన ఉద్గారాలతో స్వచ్ఛమైన ఇంధనాలను తయారు చేయడంపై కసరత్తు చేస్తోంది. దీని కోసం ఇరు సంస్థల మధ్య కీలక ఒప్పందం చేసుకుని కృషి చేయనున్నాయి. పెరుగుతున్న ఇంధన వనరుల వినియోగం నేపథ్యంలో, పర్యావరణానికి హాని చేయని ఇంధనాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆధునాతన సాంకేతికతను డెవలప్ చేయడంలో మూడ్రోజుల పాటు నిర్వహించిన మేథోమథన సదస్సు ఎంతోగానో తోడ్పడుతుందని ఐఐసీటీ వర్గాలు పేర్కొన్నాయి.

**పీల్చే గాలి కలుషితమవుతున్న తరుణం..**

పీల్చే గాలి కలుషితమైపోతున్న తరుణంలో వాతావరణంలోని కాలుష్య కారకాలను ఇంధన వనరులుగా మార్చుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. స్వచ్ఛమైన ఆక్సిజన్ కంటే గాలిలో పరిమితికి మించి పోతున్న కర్బన ఉద్గారాల నిర్మూలన, నియంత్రణ, పునర్వినియోగం వంటివి అత్యంత కీలకంగా మారాయి. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని వాతావరణంలో టన్నుల కొద్ది చేరుతున్న కర్బన ఉద్గారాలను పునర్వినియోగంలోకి తీసుకువచ్చేలా పరిశోధనలను విస్తృతం చేయడంలో ఐఐసీటీ కీలక పాత్రను పోషించింది. దేశంలోని కెమికల్ రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి క్యాటలిస్ ఫర్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ సైస్టెనబిలిటీ(సీఈఈఎస్-24) ద్వారా మూడ్రోజుల సదస్సును ఇటీవల నిర్వహించారు. దాదాపు దేశంలోని 28 ప్రధాన పరిశోధన, ప్రముఖ విద్యా సంస్థలు, ఇంధన సంస్థలతో కలిసి ప్రత్యేక చర్చా వేదికను ఏర్పాటు చేసింది.

# న్యూయార్క్ చేరుకున్న ప్రధాని మోదీ ఐరాస కాంక్లేవ్‌లో కీలక ప్రసంగం



ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. శనివారం నుంచి మూడు రోజులపాటు ఆయన పర్యటన కొనసాగనుంది. పర్యటనలో భాగంగా ఇవాళ ఆయన న్యూయార్క్‌కు చేరుకున్నారు. శనివారం డెలావేర్‌లో జరిగిన 'క్యాన్సర్ మూన్‌షాట్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ న్యూయార్క్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి ప్రవాసులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ జరిగిన కమ్యూనిటీ ఈవెంట్‌లో ప్రధాని పాల్గొన్నారు. న్యూయార్క్‌లో 'మోదీ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్‌ఏ భారీ ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి దాదాపు 14 వేల మంది హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో సెలబ్రిటీలు పాల్గొన్నారు. 500 మంది కళాకారులు, 350 మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

**బైడెన్‌కు బహుమతి**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ.. శనివారం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ అయ్యారు. డెలావేర్‌లోని బైడెన్ నివాసంలో ఇద్దరు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జో బైడెన్‌కు మోదీ వెండితో చేసిన రైలు నమూనాను బహుమతిగా ఇచ్చారు. ఆ రైలు నమూనాపై ఢిల్లీ టు డెలావేర్ అని రాసి ఉంది. దాన్ని మహారాష్ట్రకు చెందిన కళాకారులు తయారుచేశారు.

# మీరే అని గ్యారెంటీ ఏంటి



ఒకప్పుడు పర్సు సూట్‌కేస్ లాంటివి పోతాయేమోనని ఎప్పటికప్పుడు చెక్ చేసుకునే వాళ్లం. ఇప్పుడు? ఎప్పటికప్పుడు జేబు చెక్ చేసుకుంటున్నాం.. ఫోన్ ఉందో? లేదో? అని. ఇంతలా స్మార్ట్‌ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన వస్తువులా మారిపోయింది. అందుకే స్మార్ట్‌ఫోన్ సెక్యూరిటీ విషయంలో తయారీ సంస్థలు కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నాయి. ఓఎస్‌లో అందుకు తగిన స్మార్ట్ ఫీచర్లను జోడిస్తున్నాయి. త్వరలో అందుబాటులోకి రానున్న 15 వెర్షన్‌లోనూ ఫోన్ సెక్యూరిటీకి ఆండ్రాయిడ్ పెద్దపీట వేసింది. 'ఐడెంటిటీ చెక్' ఫీచర్‌ని పరిచయం చేయనుంది. ఐఓఎస్‌లో ఉన్న 'స్టోలెన్ డివైస్ ప్రొటెక్షన్' లాంటిదే ఈ ఫీచర్. ఇది ఓ నిఘా వ్యవస్థలా పని చేస్తుంది. వినియోగదారులు ఫోన్‌ని రోజూ ఏయే లొకేషన్స్‌లో వాడుతున్నారు? ఏయే అవసరాలకు ఉపయోగిస్తున్నారు? ఏ వేళల్లో ఎక్కువగా యూజ్ చేస్తున్నారు? లాంటి అనేక విషయాల్ని నిరంతరం ట్రాక్ చేస్తుంది. ఎప్పుడైనా అనుకోకుండా ఫోన్ ఏదైనా కొత్త లొకేషన్‌ని డిటెక్ట్ చేస్తే.. తక్షణం అలర్ట్ అవుతుంది. వెంటనే యూజర్ ఎవరనేది తెలుసుకునేందుకు ఫోన్ లాక్ చేస్తుంది. యూజర్ బయోమెట్రిక్ లేదా ఫేస్ డిటెక్షన్‌ని అడుగుతుంది. వచ్చిన ఇన్‌పుట్‌ని ప్రాసెస్ చేసి యూజర్ వెరిఫికేషన్ చేశాకే.. ఫోన్ అన్‌లాక్ అవుతుంది. ఇదెంత స్ట్రాంగ్‌గా పని చేస్తుందంటే.. పిన్ నెంబర్ ఎంటర్ చేశాక కూడా.. 'ఐడెంటిటీ చెక్' తర్వాతే అన్‌లాక్ అవుతుంది. దీంతో ఎవరైనా ఫోన్ దొంగిలిస్తే.. డేటా ఎవరి కంటా పడకుండా జాగ్రత్త పడొచ్చు అన్నమాట. మరో విషయం ఏంటంటే.. కొత్త వెర్షన్ ఆండ్రాయిడ్ 15లో కస్టమైజేషన్‌కు అధిక ప్రాధాన్యమిస్తూ ఫీచర్లను అందుబాటులోకి తెస్తున్నారట. దీంతో యూజర్లు వారివారి అవసరాలకు తగినట్టుగా ఓఎస్‌లో మార్పులు చేసుకోవచ్చు.

### డెంగ్యూ నుంచి త్వరగా కోలుకోవాలంటే

# ఈ ఫుడ్ ఐటమ్స్ తప్పక తీసుకోవాల్సిందే




ప్రతి ఏడాది జనం భారీ సంఖ్యలో డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**1. కొబ్బరి నీళ్లు**

డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. పొప్పడి ఆకుల రసం**

పొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి పొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ పొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు**

మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.

**4. కివీ ఫ్రూట్**

డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు**

వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప ఆకులు పనిచేస్తాయి. రోజూ ఉదయాన్నే లేత వేపాకులు తినడం ద్వారా ప్రయోజనం ఉంటుంది.

# మీ శాఖ యూజ్‌లెస్

### కరెంట్ కట్‌పై ఎక్స్ వేదికగా మండిపడ్డ వినియోగదారుడు
### గంటల తరబడి విద్యుత్‌కు అంతరాయం ఫిర్యాదులొస్తున్నా..
### పట్టించుకోకపోవడంతో ట్వీట్
### అర్ధరాత్రి పునరుద్ధరణ పనులు పర్యవేక్షించిన సీఎండీ



'సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలో 4 గంటలుగా కరెంటు లేదు. వర్షం ఆగి ఇప్పటికే 2 గంటలైంది. విద్యుత్ తీగలు దెబ్బతినడానికి భారీ గాలులు కూడా లేవు. అయినా.. సరఫరా గంటల తరబడి ఎందుకు నిలిచిపోయింది' ఇదీ సుమన్ మిత్ర అనే విద్యుత్ వినియోగదారుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డికి, టీజీఎస్‌పీడీసీఎల్ సంస్థకు చేసిన ట్వీట్. 'ట్విట్టర్ వేదికగా 2 గంటల నుంచి పవర్ కట్‌కు సంబంధించి వందల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా మీరు చాలా కూల్‌గా సమాధానం ఇస్తున్నారంటే.. మీ శాఖ యూజ్‌లెస్ అనుకోవాలి'.. అంటూ ఘాటుగా మరో ట్వీట్‌ను రాత్రి 1.28 గంటల సమయంలో పెట్టాడు. ఇలాంటి ఫిర్యాదులు ఒక్కరి నుంచే కాదు.. గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న పలు ప్రాంతాల నుంచి వందలాది మంది కరెంటు లేక గంటల తరబడి ఇబ్బందులు పడ్డామంటూ.. ట్విట్టర్‌లో పేర్కొన్నారు. గురువారం కురిసిన భారీ వర్షానికి గ్రేటర్‌లో విద్యుత్ సరఫరా చాలా చోట్ల గంటల తరబడి నిలిచిపోయింది. రాత్రి 10 నుంచి 12 గంటల వరకు వర్షం కురిసింది. ఆ తర్వాత రాత్రి 2-3 గంటల దాకా సరఫరా పునరుద్ధరణ కాకపోవడంతో నగరవాసులు అసహనం వ్యక్తం చేశారు.

**కొమ్మలు తీగలపై పడ్డాయి:** సీఎండీ ముషారఫ్ ఫరూఖీ శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి అక్కడక్కడ కొన్ని చోట్ల చెట్లు, వాటి కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు, స్తంభాలపై పడటంతో కొద్దిసేపు కరెంటు సరఫరాలో అంతరాయం కలిగింది. క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉన్న సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టి సరఫరాను సాధారణ స్థితికి తెచ్చారు. నేను స్వయంగా అర్ధరాత్రి క్షేత్ర స్థాయిలో పర్యటించి పునరుద్ధరణ చర్యలు పర్యవేక్షించా. బంజారాహిల్స్, బైరామల్‌గూడ, బండ్లగూడ, కిస్మత్‌పూర్, తార్నాక, లంగర్‌హౌజ్ ప్రాంతాల్లో చెట్లు కూలి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. గాలికి ఇతర వస్తువులు లైన్ల మీద పడటం.. ఇన్సులేటర్స్ ఫెయిల్ అవ్వడం వంటి కారణాలతో 19 ఫీడర్లు బ్రేక్ డౌన్ అయ్యాయి.

**9910 మెగావాట్లు**

డిస్కం పరిధిలో రికార్డు స్థాయిలో శుక్రవారం ఉదయం 10 గంటల 35 నిమిషాలకు 9910 మెగావాట్ల విద్యుత్ డిమాండు నమోదైందని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. కాగా, భారీగా వర్షాలు పడటం, నీటి లభ్యత పెరగడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండటంతో వ్యవసాయ రంగంలో డిమాండు భారీగా పెరుగుతున్నదని, 10వేల మెగావాట్లను కూడా దాటే అవకాశమున్నదని అధికారులు వెల్లడించారు.

# సీఎం సొంత వ్యవహారంగా ట్రిపుల్ ఆర్ గోప్యంగా దక్షిణ భాగం అలైన్‌మెంట్

**ఎంపిక చేసిన వారికే సమావేశాల్లో ఎంట్రీ!**

**సలహాదారులు, కన్సల్టెంట్లు, ఐఏఎస్‌లకే ప్రవేశం**

**ఇంజినీర్ల సైడ్‌లైన్.. ఆర్అండ్‌బీకి సమాచారమే లేదు**

**రహస్య మంతనాలపై సర్వత్రా సందేహాలు**

ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం డిజైన్ల తయారీలో ప్రభుత్వ వైఖరి ఆది నుంచి సందేహాలకు తావిస్తున్నది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ రూపకల్పన ముఖ్యమంత్రితోపాటు ఆయన ఎంపికచేసుకున్న కొద్దిమంది సలహాదారులు, కన్సల్టెంట్ల మధ్య, ఓ క్లోజ్డ్ రూమ్‌లో జరగడం అనుమానాలకు తావిస్తున్నది. ప్రజా ప్రయోజనాల కోసమే చేపడుతున్నట్లు చెబుతున్న ఈ ప్రాజెక్టులో సంబంధిత విభాగం అధికారులకే చోటు కల్పించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ముఖ్యమంత్రి సొంత వ్యవహారంలా మారిపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో రోడ్లు, భవనాల నిర్మాణానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే ఆర్అండ్‌బీ శాఖను ట్రిపుల్ ఆర్ డిజైన్ల తయారీలో ప్రభుత్వం పూర్తిగా దూరం పెట్టింది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌పై ముఖ్యమంత్రి వద్ద నిర్వహించే సమావేశాలకు ఒకరిద్దరు ప్రభుత్వ సలహాదారులు, మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు, కన్సల్టెంటు ఏజెన్సీ ప్రతినిధులు తప్ప ఇతరులకు ప్రవేశం లేకుండా చేశారు. ఇటీవల జరిగిన సమావేశానికి ఆర్అండ్‌బీ ఇంజినీరింగు అధికారులు వెళ్లినప్పటికీ వారిని బయటనే ఉంచారు. వారికి కనీసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌కు సంబంధించిన సమాచారం కూడా ఇవ్వలేదు. ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్ఎండీఏ కమిషనర్‌ను మాత్రమే సమావేశానికి అనుమతించారు. రోడ్లు, భవనాల నిర్మాణం కోసమే ఏర్పాటు చేసుకున్న ఈ శాఖపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి బహుషా చరిత్రలో ఎన్నడూ లేదంటే అతిశయోక్తి కాదు. ఇంజినీర్లు డిజైన్లు సిద్ధంచేస్తే, ఈఎన్‌సీ లేక చీఫ్ ఇంజినీర్ హోదాలో ఉండే అధికారి వాటిని ప్రభుత్వ పెద్దలకు వివరించడం ఆనవాయితీ. కానీ ఇక్కడ ఇందుకు పూర్తి భిన్నంగా జరిగింది. కన్సల్టెంట్లు తాము రూపొందించిన అలైన్‌మెంట్‌ను ప్రభుత్వ సలహాదారుల సమక్షంలో సీఎంకు వివరించారు. మనం సొంత ఇంటి నిర్మాణం కోసం నియమించుకున్న ఇంజినీర్లకు ఎలాగైతే సూచనలు చేస్తామో.. అదే ధంగా సీఎం కన్సల్టింగ్ ఏజెన్సీకి సూచనలు చేస్తున్నారని, ఎక్కడా ఆర్అండ్‌బీ ఇంజినీర్లను భాగస్వాములను చేయడంలేదని చెప్తున్నారు. దీంతో ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారమా.. లేక ముఖ్యమంత్రి సొంత వ్యవహారమా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం పాటిస్తున్న ఈ గోప్యత అనేక సందేహాలకు తావిస్తున్నది. దీని వెనుక పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయన్న ఆరోపణలకు బలం చేకూరుతున్నది.

**ఔటర్‌ను జ్ఞప్తికి తెస్తున్న ట్రిపుల్ ఆర్**

ప్రస్తుతం ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి గతంలో ఔటర్ రింగురోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణం సందర్భంగా జరిగిన అక్రమాలను జ్ఞప్తికి తెస్తున్నది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించిన ఔటర్ రింగురోడ్డు.. పెద్దల ప్రయోజనాల కోసం అష్టవంకరలు తిరిగిన విషయం ఇంకా చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఇందులో పెద్ద సంఖ్యలో రైతులు నష్టపోగా, భూములు కొనుగోలు చేసుకున్న పెద్దలు మాత్రం రాత్రికి రాత్రే వందల కోట్లకు పడగలెత్తారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్‌ను తమ అనుయాయుల రియల్ ఎస్టేట్ దందా కోసం ఓ గొప్ప అవకాశంగా మలుచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇంకా అనేక మార్పులు, చేర్పులు జరగాల్సి ఉందని సాక్షాత్తూ అధికారవర్గాలే చెప్తున్నాయి. అది ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం



లేదని, ప్రభుత్వ ఆలోచనలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు బేరీజు వేసుకొని అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కమిటీ నివేదిక ఇస్తుందని, అనంతరం మార్పులు చే ర్పులు చేసి అలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇస్తారని అంటున్నారు. అలైన్‌మెంట్ విషయంలో ప్రభు త్వం ఇస్తున్న లీకులతో రైతులు ఆందోళనలో ఉండగా, రియల్టర్లు మాత్రం అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు.

**మమ్మల్ని రానివ్వకపోవడం మంచి పరిణామం**

తమను ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టులో భాగస్వాములను చేయకపోవడమే మంచిదని కొందరు ఆర్అండ్‌బీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం చెప్తున్న విధంగా చేసుకుంటూపోతే ప్రజలనుంచి వ్యతిరేకత రావడమే కాకుండా భవిష్యత్తులో తమ ఉద్యోగాలకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. అలైన్‌మెంట్‌కు సంబంధించిన వివరాలు సోషల్ మీడియా ద్వారానే తమకు తెలిసిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీలో కూడా ఎవరున్నారో తమకు సమాచారం

# ఆరోగ్యానికి ఆహార హారం ప్రతి ఒక్కరూ వీటిగురించి తెలుసుకోవాల్సిందే



నాగరికత అన్నది వందల ఏండ్ల సుదీర్ఘకాలంలో ఏర్పడుతుంది. అందులో ఆహారం ఓ సంప్రదాయంగా భాగమైపోతుంది. ఆ ప్రాంతపు వాతావరణం, పంటలు, వ్యక్తుల శరీర తత్వం, జీవనశైలి ఇలా ఆ సమాజంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగానే ఆహారపు అలవాట్లు ఏర్పడతాయి. భారతీయుల విషయంలోనూ అదే జరిగింది. ఆహారాన్ని ఆకలి తీర్చే సాధనంగానే కాకుండా ఆరోగ్యాన్ని అందించి, ఆయుష్షును పెంచే ఔషధంగా పెద్దలు భావించేవారు. కానీ రుచి కోసమో, సౌలభ్యం కోసమో, వైవిధ్యం కోసమో అంగడిలో ఆహారం వైపు అడుగులు వేయడం మొదలైనప్పటి నుంచి మన అలవాట్లు మారాయి. ఆహారం ఓ ఫ్యాషన్‌గా, జిహ్వను సంతృప్తి పరిచే వ్యసనంగా, అప్పటికప్పుడు దొరికే ఉత్పత్తిగా మారిపోయింది. ఫలితం మధుమేహం తదితర దీర్ఘకాలిక జబ్బులకు భారత్ ప్రపంచ రాజధానిగా మారుతున్నది. దీని నుంచి బయట పడేందుకు ప్రముఖ ఆహార సంస్థలు కొన్ని ఆహార మార్గదర్శకాలను జారీ చేశాయి. అవి ఆరోగ్యం కోరుకునే ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసినవే. ఒకప్పుడు భారతీయ ఆహారంలో నియమం ఉండేది. పదార్థాలు, సమయాల విషయంలో పరిమితులు ఉండేవి. ఆహారాన్ని ఒక శాస్త్రంగా గౌరవించిన రోజులవి. కాలం మారింది. నచ్చినది తినడమే ఇప్పుడు పద్ధతిగా మారిపోయింది. ఎక్కడ తింటున్నాం, ఏం తింటున్నామన్నది ప్రామాణికత లేని విషయం అయిపోయింది. అవసరాన్ని బట్టి బయట తినడంలో తప్పు లేదు. కొన్ని సందర్భాల్లో తప్పదు కూడా! కానీ ఎప్పుడైతే ప్రపంచీకరణ మొదలైందో మనం తినే ఆహారంలో రంగు, రుచి, వాసన తప్ప లోపల ఇంకేం ఉంటాయో పట్టించుకోని స్థితి ప్రారంభమైంది. ఆహారం ఓ ఔషధం అని కళ్లకద్దుకునే స్థాయి నుంచి అది విషమని తెలిసినా లొట్టలేసుకుని తినే పరిస్థితి ఏర్పడింది. అసలే భారతీయుల జన్యువులు మధుమేహానికీ, గుండె సమస్యలకి త్వరగా లొంగిపోతాయని నివేదికలు చెబుతున్నాయి. వాటిని దూరం చేసుకునే శారీరక శ్రమ ఎలాగూ మనం చేయడం లేదు. కనీసం తీసుకునే ఆహారమైనా సరిగా ఉంటోందా అంటే, అదీ లేదు. దీంతో మధుమేహం, ఊబకాయం, రక్తపోటు, ఫ్యాటీ లివర్ లాంటి సమస్యలు ఇంటింటా కనిపిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాద ఘంటికలే! ఒకసారి ఆగి, మన ఆహారపు అలవాట్లను, పొరపాట్లను బేరీజు వేసుకోవాల్సిన సమయమే! అందుకే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ తో కలిసి ప్రత్యేకంగా భారతీయుల కోసం కొన్ని డైటరీ గైడ్‌లైన్స్ విడుదల చేసింది. 1998లోనే వీటిని రూపొందించినప్పటికీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, ఈమధ్యనే తన సూచనలు ప్రకటించింది. వాటి సారాంశమిదే! సరైన ఆహారం తీసుకోకపోవడం ఒకవైపు పోషకాహార లోపానికీ, మరోవైపు ఊబకాయానికీ దారితీస్తున్నది. చక్కెర, కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం ఇందుకు ఓ ముఖ్య కారణం. ఆకర్షణీయమైన ప్రకటనలు, అందుబాటు ధరలతో ఈ తరహా ఉత్పత్తులు పోషకాహారం కంటే తేలికగా, చవకగా లభించేస్తున్నాయి. ఇవి పిల్లల, పెద్దల ఆరోగ్యం మీద దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఓ అంచనా ప్రకారం 56.4% అనారోగ్యాలు, అసంబద్ధ ఆహారపు అలవాట్ల వల్లే కలుగుతున్నాయి. 'సరైన ఆహారం, మంచి వ్యాయామం చేస్తే కనుక గుండె సమస్యలు, రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా మధుమేహాన్ని 80 శాతం వరకు నివారించగలం' సంయుక్తంగా విడుదల చేసిన గైడ్‌లైన్స్ ముందుమాట సారాంశం. ఇక ఈ సూచికలో కనిపించే 17 మార్గదర్శకాలు కూడా ఇంతే కరాఖండిగా, మన రోజువారీ ఆహారపు అలవాట్లలో రావాల్సిన మార్పులను సూచిస్తున్నాయి.

**వైవిధ్యమే ఆరోగ్యం**

ఆహారంలో తెల్లటి అన్నం ఉంటే సరిపోదు. చపాతీ తింటే ఆరోగ్యం అనుకుంటూ మూడు పూటలా రోటీ తింటే చాలదు. ఆహారంలో వైవిధ్యం ఉన్నప్పుడే శక్తినిచ్చే కేలరీలు, దృఢత్వాన్నిచ్చే మాంసకృత్తులు, జీవక్రియలకు సాయపడే ఖనిజాలు, అవయవాలకు అండగా నిలిచే విటమిన్లు, జీర్ణవ్యవస్థను నడిపించే పీచుపదార్థాలు అన్నీ మనకు అందుతాయి. అది జరగాలి అంటే మనం తీసుకుంటున్న ఆహారంలో తృణ ధాన్యాలు (బియ్యం వంటివి), కూరగాయలు, పండ్లు, కాయధాన్యాలు (కందిపప్పు వగైరా), పాలపదార్థాలు, కొవ్వు పదార్థాలు, పప్పులు (బాదం లాంటివి), దుంపలు, నూనెలు ఇలా అన్నీ ఉండాలి. ఇక్కడో చిక్కు ఉంది. ఇవన్నీ మన ఆహారంలో ఉంటే చాలు అనుకోవడానికి లేదు. మన ఆహారంలో కాయగూరలు, పండ్ల శాతం ఎక్కువ ఉండాలి. ఆ తర్వాత తృణధాన్యాలు, కాయధాన్యాలు, పాలపదార్థాలు, పప్పులు, కొవ్వు పదార్థాలు ఈ ప్రాధాన్యక్రమంలో తగ్గుతూ రావాలి.

**ఆ వెయ్యి రోజులూ కీలకం!**

శిశువు తల్లి కడుపులో ఉన్న తొమ్మిది నెలలు (270 రోజులు), ఆ తర్వాత తన ఎదుగుదలలో కీలకమైన రెండేళ్లు (365o365) ఈ వెయ్యి రోజులూ అటు శిశువుకీ, తల్లికీ కీలకం అంటున్నదీ నివేదిక. దీనికోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోమని సూచిస్తున్నది. గర్భిణులు తగిన పోషకాహారం తీసుకోవాలి. ఇలా తింటున్నప్పుడు తన కడుపులో ఎదుగుతున్న శిశువు బరువుతో కలిపి 10 నుంచి 12 కిలోలు పెరగడం ఓ ఆరోగ్యకరమైన సూచన. ఈ సమయంలో ఫోలిక్ యాసిడ్, డి-విటమిన్ వంటివి కూడా తగినంత అందేలా చూసుకోవాలి. సి-విటమిన్ ఇచ్చే పండ్లు, ఆకుకూరలు, పప్పులతో పాటుగా కాస్త సూర్యరశ్మి తగిలేలా చూసుకోవడం, తగినంత నడక అవసరం. సమృద్ధిగా తినమన్నారు కదా అని కూల్‌డ్రింకులు, కాఫీటీలు, జంక్ ఫుడ్ తీసుకుంటే మాత్రం గర్భిణికి దీర్ఘకాలిక సమస్యలు రావడంతో పాటు శిశువు మీద కూడా ప్రభావం పడుతుంది. చూలాలుగా ఉన్నప్పుడు పొగాకు, మద్యంతో పాటు విపరీతమైన చక్కెర, ఉప్పు ఉన్న పదార్థాలు తినడం తగ్గించుకోవాలి.

**పాలు పట్టడం:** బిడ్డ పుట్టిన దగ్గరి నుంచీ ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే పట్టించాలి. ఆ సమయంలో శిశువు ఎదుగుదలకు కావల్సిన సహజ పోషకాలు ఉండే బలవర్ధకమైన ఆహారం అది. తల్లీబిడ్డల అనుబంధానికీ, ప్రసవం తర్వాత వచ్చే మానసిక శారీరక సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు ఈ చర్య చాలా ఉపయోగపడుతుంది.

**ఆర్నెల్ల తర్వాత**: ఆరు మాసాలు దాటిన శిశువుకి తల్లిపాల నుంచి అందే బలం సరిపోదు. అందుకని ఉడికించిన ఆహారాన్ని అందించాలి. వీటిలో ఉప్పు, చక్కెర శాతం తక్కువ ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం పోషకాలు పుష్కలంగా ఉండే పప్పులు, పాలు, పండ్లు, మినుములు, గుడ్లలాంటివి ఎంచుకోవాలి. చిక్కటి జావ, ఉడికించిన బంగాళదుంప, యాపిల్ గుజ్జు అందించాలి. పెరుగుతున్న నెలలతోపాటు ఆహారపు మోతాదును పెంచాలి. ఒక వారానికి సరిపడా చార్ట్ వేసుకుని ఏ రోజు ఏం పెట్టాలి అని నిర్ణయించుకుంటే, పిల్లలకు సమతుల ఆహారం అందించడం తేలిక అవుతుంది. మొలకెత్తిన ధాన్యం గింజలను పొడి చేసి పెట్టడం కూడా చాలా ఉపయోగపడుతుంది. పాలకూర, క్యారెట్, గుడ్డు, చేప, గుమ్మడికాయ, అరటిపండు, పెరుగు లాంటివన్నీ పిల్లల ఆహారంలో చేర్చాలి. అయితే వీటి తయారీలో శుభ్రత చాలా అవసరం. ఎందుకంటే పిల్లల్లో జీర్ణశక్తి బలహీనంగా ఉంటుంది కాబట్టి త్వరగా వాంతులు, విరేచనాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ అనే మాటలు ఈ మధ్య కాలంలో అందరికీ పరిచయం అయిపోయాయి. ఇవి ఫ్యాటీ యాసిడ్స్‌లో భాగం. నూనె, గింజలు, పాలు, నెయ్యి లాంటి ఆహారం నుంచి ఫ్యాటీ యాసిడ్స్ మనకు అందుతాయి. మన ఒంట్లో హార్మోనుల పనితీరుకు, కణజాలానికి%ా% ఆఖరికి జన్యు నిర్మాణానికి ఇవి చాలా కీలకం. ఫ్యాటీ యాసిడ్స్‌లో చాలా రకాలు ఉంటాయి. వాటిలో శాచురేటెడ్ ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ లాంటివి ప్రమాదకరం అని మనం వింటూనే వస్తున్నాం. ఒంటికి ఉపయోగపడే స్థాయిలో, రీతిలో ఫ్యాటీ యాసిడ్స్ మనకు అందాలంటే రిఫైన్డ్ నూనెలని వీలైనంత తక్కువగా వాడమని ఈ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. దీని బదులుగా నువ్వుల లాంటి నూనె గింజలను, వేరుశనగ పప్పులతో చేసిన పేస్ట్ లాంటివి వాడితే వంటలో నూనె అవసరం తగ్గిపోతుంది. సోయాబీన్స్, గుడ్లు, చేపలు, వాల్ నట్స్, నెయ్యి, పాలలాంటి వాటి ద్వారా కావల్సిన ఫ్యాటీ యాసిడ్స్ అందుతాయి. ఇక కంటికి కనిపించే కొవ్వును 'విజిబుల్ ఫ్యాట్' అంటారు. వంటకాల్లో పోసే నూనె ఇందుకు ఉదాహరణ. ఇవి రోజుకు 30 గ్రాములకు మించికూడదని ఈ నివేదిక సూచిస్తున్నది. కూరల్లో రిఫైన్డ్ ఆయిల్ వాడకం వల్ల మరో సమస్య కూడా ఉంది. అవి నిలవ ఉండేందుకు, పారదర్శకంగా మారేందుకు, రుచి పెరిగేందుకు నానారకాల రసాయనాలు కలపడంతో పాటు%ా% విపరీతంగా శుద్ధి చేస్తారు. ఇలా శుద్ధి చేసేటప్పుడు వాటిలో సహజంగా ఉండే పోషకాలు సైతం నశించిపోతాయి. దీనర్థం మనం వాడే రిఫైన్డ్ ఆయిల్ కేవలం ఓ ఇంధనంలా పనిచేస్తున్నదనే! ఇక అదే నూనెను పదేపదే వేడి చేస్తే జరిగే హాని గురించి తల్చుకుంటేనే భయం వేస్తుంది. ఇక్కడ మరో విషయం చెప్పుకోవాలి. బయట ఆహారాన్ని వండేందుకు వనస్పతిని ఎక్కువగా వాడుతుంటారు. ఈ వనస్పతిని రూపొందించేందుకు హైడ్రోజనేషన్ అనే ప్రక్రియను వాడతారు. అది కూడా ప్రమాదకరమే. ఇక ఇళ్ల నుంచి హోటళ్ల వరకు చాలాచోట్ల వినియోగించే పామ్ ఆయిల్ అన్ని నూనెల్లోకి ప్రమాదకరం అనే హెచ్చరిక కూడా వినిపిస్తున్నదీ నివేదిక.

## బుమ్రా దెబ్బకు బిత్తరపోయిన బంగ్లాదేశ్..




చెపాక్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ పట్టుబిగిస్తోంది. మొదట బ్యాటుతో చెలరేగిన టీమిండియా తర్వాత బంతితో విజృంభిస్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 339/6తో రెండో రోజు ఆట ఆరంభించిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు ఆలౌటైంది. రవిచంద్రన్ అశ్విన్ (113బీ 133 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీతో చెలరేగాడు. రవీంద్ర జడేజా (86బీ 124 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు) గొప్పగా పోరాడాడు. యశస్వి జైస్వాల్ (56బీ 118 బంతుల్లో 9 ఫోర్లు), రిషబ్ పంత్ (39బీ 52 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ మహ్మద్ (5/83) వికెట్లతో మెరిశాడు. తస్కిన్ అహ్మద్ మూడు (3/55) వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్‌ను స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలి ఓవర్‌లోనే దెబ్బకొట్టాడు. బుల్లెట్‌లా వేసిన ఆఖరి బంతికి బంగ్లా ఓపెనర్ షాద్మాన్ ఇస్లామ్ (2) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అయితే షాద్మాన్‌ను బుమ్రా తెలివిగా బోల్తాకొట్టించాడు. మొదటి అయిదు బంతుల్ని ఓవర్ ది వికెట్‌గా వేశాడు. అంతేగాక ఔట్ స్వింగర్స్‌తో బ్యాటర్‌ను ఇబ్బందిపెట్టాడు. కానీ ఆఖరి బంతిని రౌండ్ ది వికెట్‌గా బౌలింగ్ చేశాడు. మరోవైపు షాద్మాన్ చివరి బాల్ కూడా ఔట్ స్వింగర్ అవుతుందేమో అని భ్రమపడి డిఫెండ్‌కు ప్రయత్నించలేదు. కానీ బుమ్రా యాంగిల్‌ను మార్చి బంగ్లా ఓపెనర్‌ను బిత్తరపోయేలా చేశాడు. ఇక ఆకాశ్ దీప్ వరుసగా రెండు వికెట్లు తీయడంతో రెండో రోజు ఆటలో లంచ్ విరామానికి బంగ్లాదేశ్ 9 ఓవర్లకు 26/3 స్కోరుతో కష్టాల్లో పడింది. తొమ్మిదో ఓవర్ తొలి బంతికి జకీర్ హసన్ (3)ను క్లీన్ బౌల్డ్ చేసిన ఆకాశ్.. తర్వాతి బంతికి మోమినుల్‌ను గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌కు చేర్చాడు. ఆకాశ్ దీప్‌కు హ్యాట్రిక్ దక్కకుండా ముష్ఫికర్ మూడో బంతిని అడ్డుకున్నాడు. కాగా, రెండో రోజు ఆటలో మొదటి సెషన్‌లో ఏడు వికెట్లు పడ్డాయి. అన్ని వికెట్లను ఫాస్ట్ బౌలర్లే తీయడం విశేషం. బంగ్లా బౌలర్లలో తస్కిన్ మూడు, హసన్ ఒక్క వికెట్ తీయగా, ఆకాశ్ రెండు, బుమ్రా ఒక వికెట్ పడగొట్టారు. బంగ్లాదేశ్ ఇంకా 350 పరుగుల వెనుకంజలో ఉంది.

## అరుదైన ఘనత సాధించిన టీమిండియా స్టార్ బౌలర్..



బంగ్లాదేశ్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన పేరు మీద రికార్డు రాసిపెట్టుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన భారత్ తరఫున 10వ బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. అంతే కాకుండా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేసిన ఘనత సాధించిన ఆరో భారత ఫాస్ట్ బౌలర్ బుమ్రా. హసన్ మహమూద్ ఔట్ చేసి బుమ్రా అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా అద్భుత ప్రదర్శన చేశాడు. 11 ఓవర్లలో 50 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. బుమ్రా అద్భుత బౌలింగ్‌తో బంగ్లాదేశ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. తొలి ఓవర్‌లోనే బంగ్లాదేశ్ ఓపెనర్ షాద్‌మన్ ఇస్లామ్‌ను బుమ్రా బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత ముష్ఫికర్ రహీమ్, హసన్ మహమూద్, తస్కిన్ అహ్మద్ వికెట్లు తీశాడు.

### హిట్ కొట్టాకే ఫాన్స్ ముందుకు అయ్యగారు!

### కపిల్-జహీర్‌ల జాబితాలో చేరిన బుమ్రా:

అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు పూర్తి చేసిన తర్వాత.. కపిల్ దేవ్, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ, మహ్మద్ షమీ వంటి ఫాస్ట్ బౌలర్ల జాబితాలో చేరాడు. బుమ్రా తన 227వ ఇన్నింగ్స్‌లో అంతర్జాతీయ క్రికెట్‌లో 400 వికెట్లు తీసిన ఫీట్‌ను పూర్తి చేశాడు.

### 2018లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన బుమ్రా:

బుమ్రా ప్రస్తుతం ప్రపంచంలోని అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్‌గా ఉన్నాడు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన బుమ్రా.. మొదట పరిమిత ఓవర్ల స్పెషలిస్ట్‌గా ఉన్నాడు. త్వరలోనే టెస్ట్ క్రికెట్‌లో భారతదేశానికి ముఖ్యమైన బౌలర్‌గా ఎదిగాడు. ఈ ఏడాది ప్రారంభంలో ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు టెస్టు మ్యాచ్‌ల్లో బుమ్రా 19 వికెట్లు పడగొట్టాడు.

## ద్రవిడ్‌కు తోడుగా అతడు.. మళ్లీ హిట్ కొడుతారా..?



భారత పురుషుల జట్టు మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ ఐపీఎల్‌లో తన మార్క్ చూపించనున్నాడు. ఇప్పుడు కూడా అతడు కోచ్ రాహుల్ ద్రవిడ్ తో కలిసి పనిచేయనున్నాడు. అవును.. రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ రాథోర్ నియమితులయ్యాడు. టీమిండియాకు టీ20 ట్రోఫీకి అందించిన ఈ ఇద్దరూ ఫ్రాంచైజీ క్రికెట్‌లో హిట్ కొట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం రాజస్థాన్ ఫ్రాంచైజీ వెల్లడించింది. ఈమధ్యే ద్రవిడ్‌ను తమ జట్టుకు హెడ్‌కోచ్‌గా ప్రకటించిన విషయం తెలిసిందే. రాజస్థాన్ బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ నియామకం పట్ల ద్రవిడ్ సంతోషం వ్యక్తం చేశాడు. 'చాలా ఏడ్లుగా విక్రమ్‌తో కలిసి పని చేశాను. అతడి సాంకేతిక అనుభవం, ప్రశాంతంగా ఉండే తీరు, భారత పరిస్థితులపై అతడికి ఉన్నఅవగాహన రాజస్థాన్ రాయల్స్‌కు ఎంతో పనికొస్తాయని నమ్మకంగా చెబుతున్నా. కోచింగ్ బృందంగా ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఉంది. ఇద్దరం కలిసి టీమిండియా విజయాల్లో భాగమయ్యాం. మరోసారి విక్రమ్‌తో పనిచేసే అవకాశం దక్కినందుకు థ్రిల్‌గా ఫీలవుతున్నా. యువ ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వడంలో అతడు ఎక్స్‌పర్ట్' అని ద్రవిడ్ తెలిపాడు.

### మూడు ఐసీసీ ఫైనల్స్



ద్రవిడ్, విక్రమ్ రాథోర్‌లు తొలిసారి టీమిండియాకు కలిసి పనిచేశారు. రొటేషన్ విధానానికి శ్రీకారం చుట్టి అందరికీ అవకాశాలు కల్పించారు. అంతేకాదు భారత జట్టును వరుసగా మూడు ఐసీసీ ఫైనల్స్‌కు తీసుకెళ్లారు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ .. ఆ తర్వాత వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ బృందం కప్ చేజార్చుకుంది. కానీ, టీ20 వరల్డ్ కప్‌లో ద్రవిడ్ టీమ్ కల ఫలించింది. 17 ఏండ్లుగా ఊరిస్తున్న పొట్టి ప్రపంచ కప్ భారత్ ఖాతాలో చేరింది.

### విక్రమ్ రాథోర్, ద్రవిడ్

ఐపీఎల్ తొలి సీజన్(2008) విజేత అయిన రాజస్థాన్ మళ్లీ ట్రోఫీని ముద్దాడింది లేదు. సంజూ శాంసన్ కెప్టెన్సీలో ఓసారి ఫైనల్ చేరినా రన్నరప్‌గా నిరాశపరిచింది. దాంతో, ఈసారి టైటిల్ కొట్టడమే లక్ష్యంగా పెట్టుకున్న రాజస్థాన్ కోచింగ్ స్టాఫ్‌ను మార్చేసింది. భారత జట్టును వరల్డ్ కప్ చాంపియన్‌గా నిలిపిన ద్రవిడ్, విక్రమ్‌లను కోరి మరీ తెచ్చుకుంది.

## మొన్న బంగ్లా పై పురుషులు..
## నేడు సౌత్ ఆఫ్రికాపై మహిళలు..



పాకిస్తాన్ వేదికగా సౌత్ ఆఫ్రికా మహిళల జట్టు మూడు టీ -20 ల సిరీస్ ఆడింది. 2-1 తేడాతో సిరీస్ సొంతం చేసుకుంది. శుక్రవారం జరిగిన చివరిదైన మూడో టి20 లో సౌత్ ఆఫ్రికా మహిళల జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా సిరీస్ దక్కించుకుంది.. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ జట్టు 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టపోయి 153 పరుగులు చేసింది. సిద్రా అమీన్(37) వికెట్ కీపర్ మునీబా అలీ(33) టాప్ స్కోరర్ లు నిలిచారు. ఫాతిమాసనా(27), గుల్ ఫిరోజా(18) ధాటిగా ఆడే క్రమంలో వెంట వెంటనే ఔటయ్యారు. సౌత్ ఆఫ్రికా బౌలర్లలో క్లో ట్రయాన్, తుమీ సెఖుసెఖునే నోస్కులు లేకో ఎంలాబా, సునే లూస్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. సౌత్ ఆఫ్రికా బౌలర్లు ఎక్స్ ట్రాల రూపంలో 12 పరుగులు సమర్పించుకోవడం విశేషం. మునీబా అలీ, ఫిరోజా తొలి వికెట్ కు 50 పరుగుల భాగస్వామ్యాన్ని నెలొల్పారు. మునీబా అలీ ఉన్నంతలో మెరుపులు మెరిపించింది. 26 బంతుల్లో నాలుగు ఫోర్ల సహాయంతో 33 పరుగులు చేసింది. దురదృష్టవశాత్తు తజ్మీన్ బ్రిట్స్ చేతిలో రనౌట్ అయింది.

### ధాటిగా దక్షిణాఫ్రికా

154 పరుగుల విజయ లక్ష్యం తో బర్లోకి దిగిన దక్షిణాఫ్రికా మహిళల జట్టు మూడు పరుగుల వద్ద తజ్మిన్ బ్రిట్స్(0) వికెట్ కోల్పోయింది. అయితే ఆ జోరును పాకిస్తాన్ బౌలర్లు కొనసాగించలేకపోయారు.. లారా వోల్వర్ట్(45), అన్నె కె బోష్(46), అన్నెరీ డెర్కెసెన్ (44) పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా ఘన విజయాన్ని సాధించింది. 18.3 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసి.. దక్షిణాఫ్రికా విజేతగా నిలిచింది. పాకిస్తాన్ బౌలర్లలో తుబా హాసన్, సాదియా ఇక్బాల్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ పురస్కారాన్ని దక్షిణాఫ్రికా క్రీడాకారిణి సునే లూస్ దక్కించుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాన్ని అన్నెరీ డెర్కెసెన్ సొంతం చేసుకుంది. కాగా, తొలి టి20 మ్యాచ్ లో సౌత్ ఆఫ్రికా గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నాలుగు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేయగా , పాకిస్తాన్ ఐదు వికెట్లు నష్టపోయి 122 పరుగులు మాత్రమే చేయగలిగింది. 10 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. రెండవ టి20 లో పాకిస్తాన్ ముందుగా బ్యాటింగ్ చేసి నాలుగు వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని చేదించే క్రమంలో సౌత్ ఆఫ్రికా తడబడింది. నిర్ణీత 20 ఓవర్లు ఆడి నాలుగు వికెట్ల నష్టానికి, 168 రన్స్ మాత్రమే చేసి.. 13 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

## యువీ 7 సిక్సర్లు కొట్టేవాడు.. ఆ లక్‌తో బతికిపోయా



ఒకే ఓవర్‌లో యువరాజ్ సింగ్ బాదిన ఆరు సిక్సర్ల ఊచకోతకు గురువారంతో సరిగ్గా 17 ఏళ్లు. ఈ నేపథ్యంలో యువరాజ్ బ్యాటు వేటుకు బలి అయిన ఇంగ్లండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ స్పందించాడు. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి వన్డేలో వ్యాఖ్యాతగా ఉన్న సమయంలో యువీ మిగిల్చిన పీడ కల గురించి మాట్లాడాడు. యువరాజ్ సింగ్ విధ్వంసానికి సంబంధించిన వీడియోను ఆ తర్వాత ఎన్నడూ చూడలేదని స్టువర్ట్ బ్రాడ్ తెలిపాడు. అయితే ఆ ఓవర్‌లో పొరపాటును నో బాల్ పడితే.. దాన్ని కూడా యువీ సిక్సర్‌గా మలిచేవాడని, అంతటి ఊపులో యువరాజ్ ఉన్నాడని అన్నాడు. అదృష్టవశాత్తు ఆ ఓవర్‌లో నో బాల్ వేయలేదని బ్రాడ్ పేర్కొన్నాడు. 2007 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్రాడ్ వేసిన 19వ ఓవర్‌లో యువరాజ్ అన్ని బంతుల్ని సిక్సర్లుగా మలిచిన సంగతి తెలిసిందే. ఈ అపూర్వ ఘట్టాన్ని భారత క్రికెట్ అభిమానులు అంత సులువుగా మరిచిపోలేదరు. 2007 సెప్టెంబర్ 19న ఈ విధ్వంసం జరిగింది. యువరాజ్‌ను లక్ష్యంగా చేసుకుని ఫ్లింటాఫ్ చేసిన కవ్వింపులు స్టువర్ట్ బ్రాడ్‌కు శాపంగా మారింది. చరిత్రకు నాంది పలికింది. టీ20ల్లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్స్‌లు కొట్టిన తొలి బ్యాటర్‌గా యువీ ఆ రోజు చరిత్ర సృష్టించాడు. అలాగే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. ఆ మ్యాచ్‌లో 17వ ఓవర్లో యువరాజ్ క్రీజులోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఫ్లింటాఫ్ బౌలింగ్‌లో యువీ రెండు ఫోర్లు బాదాడు. అనంతరం యువీని ఫ్లింటాఫ్ కవ్వించాడు. దీంతో కోపంతో రగిలిపోయిన యువరాజ్ తర్వాతి ఓవర్‌లో పెను విధ్వంసం సృష్టించాడు. బ్రాడ్ వేసిన మొదటి బంతిని డీప్ వికెట్‌కు, లాంగాన్‌కు మధ్యగా సిక్సర్ బాదాడు. రెండో బంతిని ఫ్లిక్‌తో డీప్ మీదుగా స్టాండ్స్‌లో పడేశాడు. ఇక తర్వాత ఎక్స్‌ట్రా కవర్స్, బ్యాక్‌వర్డ్ పాయింట్, ఓవర్ మిడ్‌వికెట్ మీదుగా సిక్సర్ల వర్షం కురిపించాడు.ఆఖరి బంతిని వైడ్ మిడాన్ మీదుగా సిక్స్ కొట్టి యువీ చరిత్ర సృష్టించాడు.

## కోహ్లీ నామస్మరణతో దద్దరిల్లిన స్టేడియం..!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని చెన్నై అభిమానులు ఎగతాళి చేశారంటూ జరిగిన ప్రచారాన్ని అక్కడి ఫ్యాన్స్ ఖండించారు. ఆ ప్రచారానికి ధీటుగా కోహ్లీ నామస్మరణతో చెన్నై స్టేడియాన్ని దద్దరిల్లించారు. టీమిండియా స్టార్ బ్యాటర్ అయిన కోహ్లీ అంటే తమకు విపరీతమైన అభిమానమని తమ చర్యలతో చాటి చెప్పారు. అభిమానుల పిలుపునకు కోహ్లీ కూడా చేతులు ఊపుతూ స్పందించాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

### అసలేం జరిగిందంటే..?

ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో విరాట్ కోహ్లీ ఔటైన సందర్భంలో చెన్నై అభిమానులు బిగ్గరగా అరుస్తూ సంతోషం వ్యక్తం చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ కొంతమంది నెటిజన్లు చెన్నై అభిమానులను తప్పుబట్టారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ సంచలన విజయంతో రన్‌రేట్‌ను మెరుగుపరుచుకొని ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన విషయం తెలిసిందే.

### అతి సంబరాలతో..

ఈ విజయాన్ని ఆర్‌సీబీ అభిమానులు టైటిల్ గెలిచినంత రీతిలో సెలెబ్రేట్ చేసుకున్నారు. ఈ సంబరాలు చెన్నై అభిమానులను తీవ్రంగా బాధించాయి. అయితే ఫస్టాఫ్ సీజన్‌లో వరుస పరాజయాలతో చతికిలపడిన ఆర్‌సీబీ.. సెకండాఫ్‌లో సంచలన ప్రదర్శనతో అనూహ్యంగా ప్లే ఆఫ్స్ చేరడంతో ఆ జట్టు అభిమానుల సంతోషానికి హద్దే లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఆర్‌సీబీ, విరాట్ కోహ్లీపై కొంతమంది సీఎస్‌కే అభిమానులు కోపం పెంచుకున్నారు. ప్లే ఆఫ్స్‌లో ఆర్‌సీబీ ఓడినప్పుడు సంబరాలు చేసుకున్నారు. ఇదే కోపాన్ని బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్ సందర్భంగా కూడా చూపించారని కొంతమంది నెటిజన్లు ఆరోపించారు. అయితే ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. విరాట్ కోహ్లీ ఔటైనందుకు అభిమానులు బిగ్గరగా అరవలేదు.

### పంత్ కోసం అరిస్తే..

రిషభ్ పంత్ మైదానంలోకి వస్తుండటంతో బిగ్గరగా అరిచారు. రోడ్డు ప్రమాదంతో రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పంత్ రెడ్ బాల్ క్రికెట్ ఆడుతుండటంతో అతనికి స్వాగతం పలుకుతూ గట్టిగా అరిచారు. అంతే తప్పా కోహ్లీ ఔటయ్యాడని కాదు. కానీ కొంతమంది నెటిజన్లు ఉద్దేశపూర్వకంగా కోహ్లీని చెన్నై ఫ్యాన్స్ ఎగతాళి చేస్తున్నారంటూ కామెంట్స్ చేశారు. దాంతో రెండో రోజు ఆటలో కోహ్లీ నామస్మరణతో అతనిపై తమకు ఉన్న అభిమానాన్ని చెన్నై అభిమానులు చాటుకున్నారు.

## చెత్త బ్యాటర్ అంటూ బాబర్‌ను తిట్టిన మాజీ టీంమేట్..



ప్రస్తుతం పాకిస్తాన్ జట్టుతోపాటు బాబర్ ఆజం విమర్శలకు గురవుతున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఫ్లాప్ అయిన తర్వాత, బాబర్‌పై విమర్శల దాడి ఎక్కువైంది. ఇవన్నీ మర్చిపోయి వన్డే కప్‌లో ఆడుతున్న బాబర్‌కు.. అక్కడ కూడా విమర్శలు ఎదురవుతున్నాయి. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ అతడిని దూషించాడు. ఇది కెమెరాలో రికార్డైంది. ఇదంతా గమనించిన బాబర్.. తన బ్యాట్‌తో సమాధానం చెప్పాడు. దీంతో సర్ఫరాజ్‌కు చెంపదెబ్బ కొట్టినట్లైంది. సర్ఫరాజ్ అహ్మద్ బాబర్‌ను ఎగతాళి చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

### సర్ఫరాజ్ అహ్మద్ ఏమన్నాడంటే?

బాబర్ అజామ్‌తో సహా పలువురు పాకిస్థానీ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో వన్డే కప్ ఆడుతున్నారు. స్టాలిన్ జట్టుకు ఆడుతున్న బాబర్ ఆజం ప్రారంభ మ్యాచ్‌లలో దారుణంగా విఫలమయ్యాడు. దీంతో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యాడు. సెప్టెంబరు 19న, బాబర్ ప్రత్యర్థి డాల్ఫిన్స్ జట్టులో భాగమైన పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్, బాబర్‌ను మైదానంలో తీవ్రంగా అవమానించాడు. సర్ఫరాజ్ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. సర్ఫరాజ్ వీడియోలో మాటంలాడెతే, 'బాబర్‌ని ఆడనివ్వండి. బాబర్‌కి 40 ఓవర్లు బౌల్ చేద్దాం. మిగతా వాళ్లంతా ఔట్ అవుతుంటారు' అంటూ దూషించాడు.

### తొలుత నెమ్మదిగా.. ఆ తర్వాత చెలరేగిన బాబర్..

మ్యాచ్‌లో బాబర్ ఆజం చాలా నెమ్మదిగా బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. బాబర్ వచ్చే సమయానికి అతని జట్టు 13 ఓవర్లలో 76 పరుగులు మాత్రమే చేసింది. దిగగానే స్టేడియం బాబర్ నినాదాలతో మారుమోగింది. బాబర్ 65 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించి సెటిల్ అయ్యేందుకు సమయం తీసుకున్నాడు. కానీ, సర్ఫరాజ్ మాటలు విన్న బాబర్.. ఆ తర్వాత వేగం పెంచాడు. బాబర్ తర్వాతి 34 బంతుల్లో 50 పరుగులు పూర్తి అద్భుతమైన సెంచరీ సాధించాడు.

### జట్టుకు మాత్రం అవమానం..

స్టాలియన్స్ జట్టు నిరంతరం కష్టపడుతున్నట్లు అనిపించింది. బాబర్ ఒక చివర నుంచి పరుగులు రాబడుతున్నా.. మరొక ఎండ్ నుంచి మాత్రం వికెట్లు పడుతూనే ఉన్నాయి. అయితే బాబర్ అజామ్ సెంచరీతో ఆ జట్టు స్కోరు బోర్డులో 271 పరుగులు చేరాయి.

## హెడ్ ఊచకోత.. పరుగుల విధ్వంసం..
## రోహిత్ శర్మ రికార్డు బద్దలు



పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నాడు ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ట్రవిస్ హెడ్. విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్లకు చుక్కలు చూపిస్తూ తనకు తానే సాటి అన్నట్లుగా ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికే టీ20 ఫార్మాట్లో పవర్ ప్లేలో అత్యధిక స్ట్రయిక్‌రేటుతో అత్యధిక పరుగులు రాబట్టిన క్రికెటర్‌గా కొనసాగుతున్న హెడ్.. వన్డేల్లోనూ హవా కొనసాగిస్తున్నాడు.

### ఆరోజు టీమిండియాపై

టీమిండియాతో వన్డే వరల్డ్‌కప్-2023 ఫైనల్లో ఈ లెఫ్టాండర్ బ్యాటర్ సృష్టించిన పరుగుల సునామీని ఎవరూ అంత తేలికగా మర్చిపోలేరు. నీలిసంద్రమైన అహ్మదాబాద్ స్టేడియంలో.. అశేష టీమిండియా అభిమానుల నడుమ.. 137 పరుగులతో హెడ్ చెలరేగాడు. బౌండరీల వర్షం కురిపిస్తూ చేతికే బ్యాట్ మొలిచిందా అన్నట్లు పరుగుల వరద పారించాడు. 120 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో అద్భుత శతకం సాధించి.. రోహిత్ సేనకు పీడకలను మిగిల్చాడు. తాజాగా.. ట్రవిస్ హెడ్ మరోసారి అదే తరహా సునామీ ఇన్నింగ్స్‌తో ప్రేక్షకులను అలరించాడు.

### అతడి పరుగుల దాహానికి ఇంగ్లండ్ బౌలర్లు బలి

ఈసారి అతడి పరుగుల దాహానికి ఇంగ్లండ్ బౌలర్లు బలయ్యారు. నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా గురువారం జరిగిన వన్డేలో హెడ్ పరుగుల సునామీ సృష్టించాడు. 129 బంతులు ఎదుర్కొన్న అతడు ఇంగ్లండ్ బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ.. ఏకంగా 20 ఫోర్లు, 5 సిక్స్‌లు బాదాడు.

### రికార్డులు సాధించిన హెడ్

మొత్తంగా 154 పరుగులతో అజేయంగా నిలిచి ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియాకు విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో పలు రికార్డులను ట్రవిస్ హెడ్ తన ఖాతాలో జమచేసుకున్నాడు. ఆస్ట్రేలియా తరఫున ఇంగ్లండ్‌పై వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన రెండో ప్లేయర్‌గా నిలిచాడు. అంతకు ముందు షేన్ వాట్సన్ 2011లో 161 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇక ఆస్ట్రేలియా తరఫున వన్డే ఇన్నింగ్స్‌లో అత్యధిక ఫోర్లు(20) బాదిన మూడో క్రికెటర్‌గానూ హెడ్ మరో రికార్డు సాధించాడు. ఈ జాబితాలో డేవిడ్ వార్నర్(24), గ్లెన్ మాక్స్‌వెల్(21) హెడ్ కంటే ముందున్నారు. అయితే, ఈ రెండు ఘనతలతో పాటు మరో అరుదైన ఫీట్‌ను కూడా ఈ లెఫ్టాండర్ బ్యాటర్ అందుకున్నాడు.

### రోహిత్ శర్మ పేరిట ఉన్న రికార్డు బద్దలు

ట్రెంట్‌బ్రిడ్జి స్టేడియంలో వన్డే లక్ష్య ఛేదనలో విజయవంతమైన జట్టు తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేసిన క్రికెటర్‌గా హెడ్ చరిత్రకెక్కాడు. తద్వారా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉన్న రికార్డును బద్దలుకొట్టాడు. 2018లో రోహిత్ ఇదే స్టేడియంలో 114 బంతుల్లో 137 పరుగులు చేసి భారత్‌ను గెలిపించాడు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే రోహిత్ శర్మ సృష్టించిన ఓ అరుదైన రికార్డును హెడ్ బ్రేక్ చేసిన విషయం తెలిసిందే. వన్డే ప్రపంచకప్-2023 సందర్భంగా.. న్యూజిలాండ్‌పై హెడ్ 59 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్నాడు. తద్వారా వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసిన తొలి ఓపెనర్‌గా హెడ్ నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు రోహిత్ పేరిట ఉండేది. ఇదే ఎడిషన్‌లో అఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌లో రోహిత్ 63 బంతుల్లోనే సెంచరీ మార్కు అందుకున్నాడు. ఇలా రోహిత్ సాధించిన రెండు అరుదైన రికార్డులను బద్దలు కొట్టాడు హెడ్.

### అత్యంత దురదృష్టవంతుడైన వ్యక్తి

ఇక వరల్డ్‌కప్ ఫైనల్లో టీమిండియాపై ఆసీస్ విజయం తర్వాత హెడ్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత దురదృష్టవంతుడైన వ్యక్తి బహుశా రోహితే అయ్యుంటాడని పేర్కొన్న విషయం తెలిసిందే. అద్భుత ఫామ్‌లో ఉన్నా జట్టుకు ట్రోఫీ అందించలేకపోయాడనే ఉద్దేశంతో హెడ్ అలా వ్యాఖ్యానించాడు.

## 116 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన బంగ్లా



చెన్నై: చిదంబరం స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 38 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 116 పరుగులతో ఆటను కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఇండియా 260 పరుగుల ఆధిక్యంలో ఉంది. బంగ్లా బ్యాట్స్‌మెన్లలో షకిబ్ అల్ హసన్(32), లిట్టన్ దాస్(22), నిజ్మల్ హుస్సేన్ శాంటో(20), మెహిడీ హసన్ మిరాజ్(12), హసన్ మహ్మూద్(09), ముష్ఫీకర్ రహీమ్(08), షాద్మాన్ ఇస్లామ్(02), జకీర్ హసన్(03), మోమినల్ హక్(0) పరుగులు చేసి ఔటయ్యారు. ప్రస్తుతం క్రీజులో మెమడి హసన్ మిరాజ్(13), టస్కిన్ అహ్మద్(0) పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నారు. టీమిండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు తీయగా అకాష్ దీప్, రవీంద్ర జడేజా చెరో రెండు వికెట్లు, మహ్మద్ సిరాజ్ ఒక వికెట్ తీశాడు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులు చేసింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 11,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com